సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 ఫిబ్రవరి 2017
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల






## నగదు రహితంగా పార్టీ విరాళాలు

# దీన్‌దయాళ్ స్ఫూర్తితో సమర్పణ దివస్








# MAHAVEER
## GROUP OF INSTITUTIONS
(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)

Counseling Code : MHVR
### MAHAVEER
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)
Email: mist.admissions@gmail.com | website : mist.ac.in
Estd : 2001
Courses Offered :

| | | |
|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA |

Counseling Code : MHVR
### MAHAVEER
Institute of Science & Technology Polytechnic (2nd Shift)
(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)
Email: mist.admissions@gmail.com | website : mist.ac.in
Estd : 2009
Courses Offered :
Polytechnic: DECE | DEEE | DCME | DME | DCE


Counseling Code : AARM
### AAR MAHAVEER
ENGINEERING COLLEGE
(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)
Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in
Estd : 2010
Courses Offered :
B.Tech: ECE | EEE | CSE | MECH.

### MAHAVEER DEGREE COLLEGE
For Arts, Commerce & Science
(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)
Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com
Estd : 2014
Courses Offered :
B.Com: Computers & General | B.Sc: MSCs

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

## FOR NRI / MANAGEMENT SEATS
Ph. : 040-6459 3899, 6459 6979, 65810046
Cell: 7093600300 | 7093600400 | 9849516669 | 9849944411
7032211640 | 7032211641 | 7032211643 | 9542001907
Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.


కష్టాలను మరిచిపోవడం, రహస్యాలను దాచిపెట్టడం, అవకాశాలను సద్వినియోగపరచుకోవడం అనే మూడూ నిజంగా కష్టమైనవి. – చిలో






విద్యను దాచుకోవడం కన్నా పంచితే మరింత పెరుగుతుంది– మహాత్మా గాంధీ

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:27 | సంచిక:07 | 25 ఫిబ్రవరి 2017

## ఈ సంచికలో...


- ఇస్రో ఆరంభించిన భారత విజ్ఞాన జైత్రయాత్ర! ... 5
- గ్రామీణులకు 'డిజిటల్' శిక్షణ ... 6
- స్టెంట్‌ల ధరలకు కళ్లెం ... 7
- ఒడిశా పంచాయతీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం ... 8
- మద్యాన్ని ప్రభుత్వమే ప్రోత్సహించడం దారుణం ... 9
- అమెరికాలో వరంగల్ వాసి హత్య తక్షణమే స్పందించిన సుష్మా ... 10
- నగదు రహితంగా పార్టీ విరాళాలు దీన్‌దయాళ్ స్ఫూర్తితో సమర్పణ దివస్ ... 11
- దశ తిరిగిన ఎఫ్‌టిఐఐ ... 15
- సమాజ శ్రేయస్సుకు విభిన్న ఆలోచన ... 16
- మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా యువమోర్చా ఉద్యమం ... 17
- జోరుగా సంతకాల సేకరణ ... 18
- ఈ పోరాటంలో వెనక్కితగ్గను ... 20
- మరుపు రాని మాణిక్యం: గురూ జీ ... 22
- కార్యకర్తృత్వాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలి! ... 23
- రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం ... 24
- రవిదాస్ కృషి నిరుపమానం ... 25
- కృష్ణవేణి తీరాన మహిళల ఉత్సవం ... 26
- యూపీలో బిజెపికి మూడింట రెండొంతుల మెజారిటీ: అమిత్ షా ... 27
- ముంపు బాధితులకు అండగా ఉంటాం! ... 28
- రోహిత్ దళితుడు కాదు గుంటూరు కలెక్టర్ నిర్ధారణ ... 29
- కార్మిక బంధువు మన దత్తన్న ... 30
- హైదరాబాద్‌లో కనీస సదుపాయాలు మృగ్యం ... 31
- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం - పేదలకు ప్రాణ సంకటం ... 32
- తెరలేచిన కొలువుల జాతం ... 33
- రాణి పద్మావతిపై అనవసర వివాదం ... 34


మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866

Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.

# సంపాదకీయం

## ఇస్రో ఆరంభించిన భారత విజ్ఞాన జైత్రయాత్ర!

అంతరిక్ష రంగంలో ఇస్రో సాధించిన ఘన విజయాన్ని చూసి యావత్ ప్రపంచం జేజేలు పలుకుతోంది. ఒకే ఒక్క రాకెట్‌ను ప్రయోగించి 104 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన భారత్ శక్తిసామర్థ్యాలను, సాంకేతిక ప్రతిభను ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయి. ఎటువంటి శషభిషలకు తావులేకుండా భారతీయ ప్రతిభను పంచుకోవాలని నేటి ప్రపంచం ఆలోచిస్తున్నది!

భారతీయ ప్రతిభను, విజ్ఞానాన్ని గుర్తించి, ప్రపంచం స్వీకరించడం కొత్త కాదు. బైబిలు, ఖురాను చేత పట్టి భూమి బల్లపరుపుగా ఉందని, దేవుడు సృష్టించిన సూర్యచంద్రులు భూమి చుట్టూ పరిభ్రమిస్తూ పగలు, రాత్రి వెలుగులు పంచుతున్నారని పశ్చిమ దేశాల ప్రజలు, పండితులు విశ్వసిస్తున్న రోజుల్లో భూమిని భూమండలం, భూగోళము అని పేర్కొనడం ద్వారా భూమి గుండ్రంగా ఉందని, అది స్థిరంగా ఉన్నట్లు కనిపిస్తున్నది కానీ స్థిరంగా లేదని ఆర్యభట్టు, వరాహ మిహిరుడు వంటి భారతీయ శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఖగోళ విజ్ఞానాన్ని భారతీయుల నుండి గ్రహించిన అరబ్బులు దాన్ని మిగతా పశ్చిమ దేశాలకు అందించారు.

సున్నా విలువ, వాడకం తెలీని రోమనులు, ఆంగ్లేయులతో సహా పశ్చిమదేశాల వారు ముప్పయి ఎనిమిదిని లిపిలో తెలియ జేయాడానికి xxxviii అనే ఎనిమిది సంకేతాలతో కూడిన సంఖ్యను ఉపయోగించి కష్టపడుతుండగా తెలుగులో 38 అనే రెండు సంకేతాల సంఖ్యతో సులభతరం చేశారు భారతీయులు. సులభతరమైన ఈ సంఖ్యామానాన్ని కూడా భారతీయుల నుండి తొలుత అరబ్బులు గ్రహించగా వారి నుండి గ్రహించిన ఆంగ్లేయులు వాటిని అరబిక్ అంకెలు అని చరిత్రలో పేర్కొన్నారు. 1,2,3.. అని సాగే తెలుగు అంకెలను మనం ఇప్పటికీ అరబిక్ అంకెలు అనే వ్యవహరిస్తుండడం విషాదం.

విభజించి పాలించే కుట్రలో భాగంగా మెకాలే వ్యూహాన్ని అమలు చేసిన ఆంగ్లేయ చరిత్రకారులు భారతీయ చరిత్రను వక్రీకరించారు. మార్క్స్ భావజాల బానిసల వక్రభాష్యాలు దానికి తోడు కాగా భారతీయ విద్యావంతులు సైతం 'మనవాళ్ళంతా వెధవాయిలోయ్!' అని వ్యాఖ్యానించడం, భారతీయతను కించపర్చడం మేధావితనానికి కొలమానంగా పరిణమించింది.

స్వాతంత్ర్యం వచ్చిన ఆరు దశాబ్దాల తరువాత కూడా చరిత్ర రచనలో జరిగిన తప్పులను సరిదిద్దే ప్రయత్నాలు జరక్కపోగా అట్టి ప్రయత్నాన్ని 'కాషాయీకరణగా తప్పపట్టి, యువతను చారిత్రికంగా అంధకారంలో ఉంచాలనే ప్రయత్నాలు సాగించారు.

నిజం నిప్పు లాంటిది, ప్రతిభ ప్రభాకరుడు (సూర్యుడు) వంటిది. దాచేసినా దాగవు, దహించి వేసే జ్వాలలతో అంధకారాన్ని పటాపంచలు చేస్తూ వెలికి రావడం ఖాయమని పదేపదే రుజువవుతోంది.

వివేకానందుని ప్రతిభను కూడా ప్రపంచం గుర్తించాకే భారతీయులు గుర్తించారు. అనన్య సామాన్యమైన భారతీయ వైభవాన్ని ప్రతిష్ఠను, ప్రతిభా పాటవాల చరిత్రను తెలియజెప్పి యువతరంలో నిద్రాణమై ఉన్న ప్రతిభకు ఊపిరులూదేలా చరిత్రరచన, పాఠ్య ప్రణాళిక కొనసాగాలి.

వ్యక్తిగత స్వార్థాన్ని ప్రేరేపించే తాయిలాల కన్నా జాతి ప్రయోజనాలు, దేశ ప్రతిష్ఠల సాధనకు నవతరం అంకితమయ్యేలా ప్రేరణదాయికమైన చారిత్రిక సత్యాలతో విద్యార్థుల పాఠ్య ప్రణాళికలు రూపొందాలి! ఇస్రో సాధించిన విజయం భారత జైత్రయాత్రకు ఒక మైలురాయి మాత్రమే అని రుజువుకావాలి!




# గ్రామీణులకు 'డిజిటల్' శిక్షణ

## ప్రధాన మంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరతా అభియాన్

| | | |
|---|---|---|
| గ్రామాల్లో డిజటల్ అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యం | 2019 నాటికి 6 కోట్ల గ్రామీణ కుటుంబాలకు శిక్షణ | రూ.2,351.38 కోట్ల అంచనా వ్యయం |

### శిక్షణ పొందినవారు

- డిజిటల్ పరంగా విద్యావంతులైన వ్యక్తులు కంప్యూటర్లను, టాబ్లెట్‌లు, స్మార్ట్ ఫోన్ వంటి డిజిటల్ సాధనాలను ఉపయోగించడం, ఈ-మెయిల్‌లను పంపడం, అందుకోవడం చేయగలరు.
- ఇంటర్‌నెట్‌ను బ్రౌజ్ చేయగలుగుతారు.
- ప్రభుత్వ సేవలను పొందగలుగుతారు, సమాచారాన్ని అన్వేషించగలుగుతారు.
- నగదు రహిత లావాదేవీల వంటి వాటిని నిర్వహించగలుగుతారు.
- దేశ నిర్మాణ ప్రక్రియలో చురుకుగా పాలుపంచుకోవడం కోసం సమాచార సాంకేతికతను (ఐటిని) వినియోగించగలుగుతారు.

గ్రామీణ ప్రాంతాలలో 6 కోట్ల కుటుంబాలను డిజిటల్ విద్యావంతులుగా (డిజిటల్ లిటరసీ) తీర్చి దిద్దేందుకు ఉద్దేశించిన 'ప్రధాన మంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరతా అభియాన్'కు కేంద్ర మంత్రివర్గం డిసెంబర్ 8న ఆమోదం తెలిపింది. 2019 మార్చి నాటికి ఈ లక్ష్యాన్ని అందుకోవాలని నిర్ణయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలలో డిజిటల్ విద్యావ్యాప్తికి ఉద్దేశించిన ఈ ప్రాజెక్టుకు రూ.2,351.38 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. కేంద్ర బడ్జెట్‌లోనూ ఈ కార్యక్రమం గురించి ప్రకటించారు.

'ప్రధాన మంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరతా అభియాన్' ప్రపంచంలో అతి పెద్ద డిజిటల్ లిటరసీ కార్యక్రమాలలో ఒకటిగా చెప్పవచ్చు. ఈ పథకంలో భాగంగా, 2016-17 ఆర్థిక సంవత్సరంలో 25 లక్షల మందికి, 2017-18 ఆర్థిక సంవత్సరంలో 2.75 కోట్ల మందికి అభ్యర్థులకు, 2018-19 ఆర్థిక సంవత్సరంలో 3 కోట్ల మందికి శిక్షణ ఇస్తారు. ఈ పథకం పరిధిలోకి అన్ని ప్రాంతాలు వచ్చేందుకుగాను ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ నుండి సగటున 200-300 అభ్యర్థులను నమోదు చేసేటట్లు చూస్తారు.

ఈ పథకాన్ని ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ పర్యవేక్షించనుంది. ఈ శాఖకుజిల్లా ఇ-గవర్నెన్స్ సొసైటీల (డిఇజిఎస్) ద్వారా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సంస్థలు, సహకరిస్తాయి.


### నేపథ్యం

డిజిటల్ విద్యపై 71వ జాతీయ నమూనా సంస్థ సర్వే ప్రకారం కేవలం 6 శాతం గ్రామీణ కుటుంబాల వద్ద మాత్రమే కంప్యూటర్‌లు ఉన్నాయి. దీనిని బట్టి 15 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాల వద్ద కంప్యూటర్‌లు లేవని తెలుస్తోంది. ఈ పథకంతో చెప్పుకోదగిన సంఖ్యలో గ్రామీణ కుటుంబాలు డిజిటల్ అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉంది. పౌరులకు కంప్యూటర్లు / డిజిటల్ సాధనాలను (స్మార్ట్ ఫోన్‌లు, టాబ్లెట్‌లు పీసీలు మొదలైనవి) ఉపయోగించడానికి కావలసిన



నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని, సమాచార లభ్యతను ఈ కార్యక్రమం సమకూర్చుతుంది. మొబైల్ ఫోన్‌ల ద్వారా నగదు రహిత లావాదేవీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున డిజిటల్ వ్యాలెట్‌లు, మొబైల్ బ్యాంకింగ్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ), అన్‌స్ట్రక్చర్డ్ సప్లిమెంటరీ డేటా (యుఎస్ఎస్ డి), ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఎఇపిఎస్) పైనా శిక్షణనిస్తారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



ఫిబ్రవరి 17న ఇస్రో అంతరిక్షంలోకి 104 ఉపగ్రహాలను విజయవంతంగా పంపించిన సందర్భంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు బీజేవైఎం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గండగోని భరత్ గౌడ్, యువ మోర్చా నాయకులు ఆలే జితేంద్ర, అనంత్ కృష్ణ, సంజయ్ ఘనాటే, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# స్టెంట్‌ల ధరలకు కళ్లెం

అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యాన్ని సుసాధ్యం చేయాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా లక్షల మంది హృద్రోగులకు ఆర్థికంగా ఊరటనిచ్చే ఒక కీలక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. హృద్రోగులకు అమర్చే స్టెంట్‌ల ధరలకు కళ్లెం వేస్తూ ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీచేసింది. ఫిబ్రవరి 13 నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఉత్తర్వులో జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ(ఎన్‌పీపీఏ) గుండె రక్తనాళాలు మూసుకుపోతున్న పరిస్థితుల్లో గుండెపోటు రాకుండా నిరోధించేందుకు ఉపయోగించే స్టెంట్ల ధరల జాబితాను ప్రకటించి ఆస్పత్రులు అంతకుమించిన ధరలను రోగుల నుంచి వసూలు చేయరాదని నిర్దేశించింది. మందుపూత లేని(బేర్ మెటల్) స్టెంట్ ధర రూ.7,260గా, మందుపూత ఉన్న(డ్రగ్ ఎల్యూటింగ్), మందుపూతతో పాటు రక్తనాళాల్లో కరిగిపోయే(బయోరిసోర్బబుల్ వాస్కులర్ స్కాఫోల్డ్) స్టెంట్లకు రూ.29,600గా ఎన్‌పీపీఏ తాజాగా ప్రకటించింది. ఇప్పటికే మార్కెట్‌లో వాడుకలో ఉన్న అన్నిరకాల స్టెంట్లకూ తాజా ధరలే వర్తిస్తాయని స్పష్టంచేసింది.

విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న వాటితో సహా స్టెంట్‌ల తయారీ ధరకు, వాటికి ఆస్పత్రులు వసూలు చేసే ధరలకు విపరీతమైన తేడా ఉంటున్నా గత పదేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అదుపుచేసి రోగులకు ఉపశమనం కల్పించే ప్రయత్నం చేయలేదు. ఈ పరిస్థితిని మార్చి రోగులను పంపిణీదారుల, ఆస్పత్రుల దోపిడీ నుంచి కాపాడేందుకు కంకణం కట్టుకున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎనిమిది నెలల పాటు కసరత్తు చేసి ఈ నిర్ణయం తీసుకుంది.

దేశవ్యాప్తంగా స్టెంట్ల వ్యాపారమే దాదాపు రూ.16 వేల కోట్లకు పైనే ఉంటుందనీ, ఒక్క హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లోనే ఏటా 10వేలకు పైగా అమర్చుతున్నారని అంచనా. దేశంలో 70 శాతం స్టెంట్ల సరఫరా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ ఆరోగ్య పథకాల పరిధిలోనే జరుగుతుండగా 30 శాతం ప్రైవేటు ఆసుపత్రులకు సరఫరా అవుతున్నాయి. సాధారణంగా ఉపయోగించే స్టెంట్లకు రూ.60 వేలు మొదలుకొని రూ.2.5 లక్షల వరకూ వసూలు చేస్తున్నారు. ఉత్పత్తి కేంద్రం నుంచి వినియోగదారుడికి చేరే క్రమంలో దీని ధర 6 నుంచి 12 రెట్లకు పైగా పెరిగిపోవడం గమనార్హం. ఈ అడ్డగోలు ధరలపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుప్రీంకోర్టు కూడా ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న కేంద్రం గతేడాది జులై 19న ఎన్‌పీపీఏ స్టెంట్ల ధరల స్థిరీకరణపై తొలి ప్రకటన విడుదల చేసింది. అప్పటి నుంచి ఉత్పత్తి సంస్థలతో పలు దఫాలుగా ఎన్‌పీపీఏ సమావేశమయ్యింది. పలువర్గాల నుంచి సలహాలు, అభిప్రాయాలను స్వీకరించిన ఎన్‌పీపీఏ తాజాగా తన నిర్ణయాన్ని వెల్లడించింది.

**విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న వాటితో సహా స్టెంట్‌ల తయారీ ధరకు, వాటికి ఆస్పత్రులు వసూలు చేసే ధరలకు విపరీతమైన తేడా ఉంటున్నా గత పదేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అదుపుచేసి రోగులకు ఉపశమనం కల్పించే ప్రయత్నం చేయలేదు. ఈ పరిస్థితిని మార్చి రోగులను పంపిణీదారుల, ఆస్పత్రుల దోపిడీ నుంచి కాపాడేందుకు కంకణం కట్టుకున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎనిమిది నెలల పాటు కసరత్తు చేసి ఈ నిర్ణయం తీసుకుంది.**



మూడు రకాల స్టెంట్లను రెండు విభాగాలుగా విభజించింది. మందుపూత లేని బేర్ మెటల్ స్టెంట్‌కు ఒక ధరను, మందుపూత ఉన్న మెటల్ స్టెంట్(డీఈఎస్), మందుపూతతో పాటు కరిగిపోయే గుణమున్న స్టెంట్ (బీవీఎస్)ను కలిపి ఒకే ధరను నిర్ణయించింది. డీఈఎస్‌తో పోల్చితే బీవీఎస్ స్టెంట్ అధునాతనమైంది. ప్రస్తుతం వైద్యులు ఎక్కువగా ప్రోత్సహిస్తున్నది కూడా దీన్నే. బీవీఎస్ ధరను గణనీయంగా తగ్గించడమంటే ప్రస్తుత ఖరీదును పదో వంతుకు కుదించడమేనని నిపుణులు చెబుతున్నారు. ఇది రోగికి ఆర్థికంగా మేలుచేసేదే. ఆసుపత్రులు రోగికి స్టెంట్‌ను అమర్చినప్పుడు దాని ఖరీదు ఎంతో తప్పనిసరిగా తెలపాలి. మరో గెజిట్ ప్రకటన ద్వారా ధరలను మార్చితే మినహా.. ఇప్పుడు స్థిరీకరించిన స్టెంట్ల ధరలు ఏడాది పాటు అమలులో ఉంటాయి.

ప్రభుత్వ నిర్ణయం వల్ల తాము కోల్పోయే ఆదాయాన్ని భర్తీ చేసుకోడానికి ఆస్పత్రులు స్టెంట్ అమర్చడానికి ఎక్కువ డబ్బులు వసూలు చేయడం, ఫీజులు పెంచడం, ఇన్ పేషెంట్‌గా ఎక్కువ రోజులు బెడ్‌పై ఉంచడం వంటి అక్రమాలకూ పాల్పడకుండా చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి అనంతకుమార్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు లేఖ రాశారు. ఒకవేళ ఆస్పత్రులు స్టెంట్‌లకు ఎక్కువ డబ్బు వసూలు చేస్తే నిర్ణీత ధరకు మించి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి రాబట్టి రోగికి వాపసు చేసే అధికారం జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థకు ఉంటుందని అనంత కుమార్ తెలియజేశారు.

–జనసందేశ్ ప్రతినిధి

భారతంలో బిజెపి

## ఒడిశా పంచాయతీ ఎన్నికల్లో

# బిజెపి ఘనవిజయం

• సుధా కస్తూరి

ఒడిశా పంచాయతీ ఎన్నికలలో బిజెపి అద్భుతమైన విజయాలను సాధించింది. ముక్కోణపు పోటీలో కాంగ్రెస్‌ను పూర్తిగా వెనక్కు నెట్టేసి, రాష్ట్రంలో పదిహేనేళ్లుగా అధికారంలో ఉన్న బిజూ జనతా దళ్‌ను తొడగొట్టి సవాలు చేస్తోంది బిజెపి. ఇప్పటివరకూ బలీయ శక్తిగా ఉన్న కాంగ్రెస్‌ను రాజకీయ థర్మాకోల్‌గా మార్చేసింది బిజెపి. అధికార బిజెడికి బిజెపికి మధ్య పెద్దగా తేడా లేదు.

అయిదు విడతలుగా జరుగుతున్న స్థానిక పంచాయితీ ఎన్నికల్లో తొలి దశలో 188 సీట్లకు ఓటింగ్ జరగగా బిజెపి 71 స్థానాలను గెలుచుకుంది. అధికార బిజెడి 103 సీట్లు పొందింది. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే హవా కొనసాగింది. రెండో విడతలో బిజెడి 94 సీట్లు గెలుచుకుంది. ఇంకా మూడు విడతల్లోనూ ఇదే ధోరణి కొనసాగుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇది ఏ విధంగా చూసినా ఘన విజయం. 2012 జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి మొత్తం 854 సీట్లలో గెలుచుకున్నది కేవలం 36. బిజూ జనతా దళ్ 656 సీట్లు, కాంగ్రెస్ 126 సీట్లు గెలుచుకుని రెండో స్థానంలో నిలిచింది. కానీ ఈ సారి తొలి దశలో కాంగ్రెస్ పొందింది కేవలం 11 సీట్లే.

ఈ ఫలితాలకు ఎనలేని రాజకీయ ప్రాధాన్యం ఉంది. ఈ ఎన్నికలు మోదీ ప్రభుత్వం చేపట్టిన నోట్ల రద్దు నేపథ్యంలో జరిగాయి. వివిధ రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికలన్నిటిలోనూ ఘనవిజయం సాధించింది. ఇప్పుడు తూర్పున ఒడిశా ప్రజలు కూడా ఇదే తీర్పునిచ్చారు. ఇదే ట్రెండ్ కొనసాగితే మొత్తం 853 సీట్లలో బిజెపికి 300కి పైగా సీట్లు సునాయాసంగా లభించే అవకాశాలున్నాయి. గత పంచాయతీ ఎన్నికల్లో బిజెపికి కేవలం 36 సీట్లు వచ్చాయన్న విషయం గుర్తుంచుకుంటే బిజెపి ఎంత పెద్ద విజయం సాధించిందో అర్థమౌతుంది.

రెండో ప్రాధాన్యం ఏమిటంటే మూడు పార్టీలు అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ బిజెపి బలంగా లేదు. బిజెపి కాంగ్రెస్‌ను మాత్రమే ఓడించగలదని, ప్రాంతీయ పార్టీల ముందు బిజెపి చతికిలపడిపోతుందని కూడా ఒక అపవాదు ఉంది. దాన్ని ఈ పంచాయతీ ఎన్నికలు వమ్ము చేశాయి. బలీయమైన శక్తిగా బిజెపి అవతరించింది.



మూడవ ప్రాధాన్యం ఏమిటంటే గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 21.88 శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కి 26.38 శాతం ఓట్లు వచ్చాయి. ఈ సారి కాంగ్రెస్ సోదిలో కూడా లేకుండా పోయింది. అంటే కాంగ్రెస్ బలం తగ్గుతోంది. బిజెపి బలం పెరుగుతోంది. ఈ పరిణామాలన్నీ గమనిస్తే వచ్చే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికార బిజూ జనతాదళ్‌కు ముచ్చెమటలు పట్టించడం ఖాయం. బిజూ జనతాదళ్ ప్రభుత్వం కీలకమైన విషయాల్లో నీరసంగా వ్యవహరించడం, పాలన పడకేయడం, అవినీతి పెచ్చరిల్లడం వంటి కారణాలతో నానాటికీ ప్రజాదరణను కోల్పోతోంది. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ బలహీనపడటం బిజెపిని ఒక బలీయమైన రాజకీయ శక్తిగా ఎదిగేలా చేస్తోంది.

నిజానికి ఈ పురోగతి ఒక్క రోజులో సాధ్యమైంది కాదు. దీని వెనుక చక్కటి సంస్థాగత వ్యూహం ఉంది. బిజెపి గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఉన్న బ్లాక్‌ల (మండలాల) సంఖ్యను సంస్థాగతంగా పెంచింది. రాష్ట్రంలో 451 బ్లాకులు ఉండగా, ఆ బ్లాకుల సంఖ్యను 999కి పెంచింది. అదే విధంగా బ్లాకుకు వంద పోలింగ్ బూత్‌లు ఉండేవి. ఇప్పుడు 32 బూత్‌లకు ఒక్క బ్లాక్ ఉండేలా చేశారు. అంటే సంస్థాగతంగా పార్టీ ప్రభావాన్ని పెంచి, కార్యకర్తల సంఖ్యను పెంచే దిశగా నాయకత్వం కృషి చేసింది. అంతే కాదు... నెలకు ఒకటి చొప్పున గ్రామ స్థాయిలో ఉద్యమం చేయడం, జిల్లా స్థాయిలో మూడు నెలలకు, రాష్ట్ర స్థాయిలో ఆరు నెలలకు ఒక ఉద్యమం చేపట్టడం జరిగింది. దీనికి కింద నుంచి పై స్థాయి వరకూ కార్యకర్తలకు కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభించింది. పార్టీ సభ్యత్వ నమోదు కూడా చాలా పెద్ద ఎత్తున చేపట్టడం, పార్టీ సంస్థాగత ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించడంతో కార్యకర్తలందరూ క్రియాశీలకంగా ఉన్నారు. ఇదే ప్రక్రియలను కొనసాగిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారానికి చేరువ కావడం ఖాయమని ఒడిశాలోని పార్టీ నేతలు అంటున్నారు.

అంతేకాదు... పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు, కేంద్ర మంత్రులు జువెల్ ఒరామ్, ధర్మేంద్ర ప్రధాన్‌లు కూడా రాష్ట్రమంతటా విస్తృతంగా పర్యటించారు. లోక్‌సభ ఎన్నికలకు పనిచేసినట్టు పనిచేశారు. పార్టీలో సంస్థాగత పటిష్టత ఉండటం వల్ల బిజెపి ఈ సారి అన్ని పంచాయతీ స్థానాల్లోనూ పోటీ చేసింది. బిజూ పట్నాయక్‌తో విసిగి ఉన్న ప్రజలు బిజెపిని ఒక ప్రత్యామ్నాయంగా చూశారు. దీని వల్ల పరిస్థితిలో గణనీయమైన మార్పు వచ్చింది.

ప్రధాని మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు క్రమం తప్పకుండా రాష్ట్రంలో పర్యటించడం కూడా పార్టీకి చాలా మేలు చేసింది. పార్టీ సంస్థాగత పటిష్టత, నవీన్ పట్నాయక్ ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను, మోదీ కేంద్రీయ నాయకత్వం పట్ల ఉన్న మద్దతును ఉపయోగించుకుని అనుకూల ఫలితాలను సాధించగలిగింది. సంస్థాగత సన్నద్ధత, వ్యవస్థాపరమైన మార్పులు, వ్యూహాత్మక ఎత్తుగడలు, విస్తృత ప్రచార తంత్రం ఉంటే సానుకూలాంశాలను ఉపయోగించుకుని పురోగతి సాధించవచ్చునని నిరూపించాయి ఒడిశా పంచాయతీ ఎన్నికలు.■



కులం ఏదైనా మంచి పనులు చేసిన వారే ప్రసిద్ధులు, కీర్తిమంతులవుతారు. - ఠాగూర్

వర్తమానం



# మద్యాన్ని ప్రభుత్వమే ప్రోత్సహించడం దారుణం

మద్యాన్ని ఆదాయ వనరుగా చేసుకొని రాష్ట్రంలో ఏరులై పారిస్తోన్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసింది. ఫిబ్రవరి 6న మహిళా మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు వివిధ వర్గాల నుంచి విశేష మద్దతు లభించింది. బిజెపి నాయకులతో పాటు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, మహిళా మండలి సభ్యురాళ్లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళా మోర్చా కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వతీరును నిరసించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ... తెలంగాణలో మద్యం విచ్చలవిడిగా అమ్ముతుండటం వల్ల అనేకమంది తాగుడుకు బానిసలుగా మారి సంసారాలను ఛిద్రం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యానికి సంబంధించి పన్నులు, లైసెన్సుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.14 వేల కోట ఆదాయం వస్తుందని, అంటే ప్రజలు రూ.35 వేల కోట్ల విలువ గల మద్యాన్ని కొనుగోలు చేస్తున్నారని, ఇందులో పేదల వాటా రూ. 30 వేల కోట్లని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో 15 గంటల పాటు బార్లు తెరిచి ఉంటాయని, సుమారు 30 వేల మంది కళాశాలల విద్యార్థులు కాలేజీలకు దుమ్మా కొట్టి, బార్ల చుట్టూ తిరుగుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల వైన్‌షాపులు, బార్లు నిబంధనలను అతిక్రమించి మైనర్లకు కూడా మద్యం అమ్ముతున్నారని, దీనివల్ల శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమవుతుందని లక్ష్మణ్ ఆందోళన చెందారు.

గ్రామాలలో స్వచ్ఛమైన తాగునీరు దొరకక ఫ్లోరైడ్ నీటితో ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి కానీ మద్యం మాత్రం సమృద్ధిగా లభిస్తుందని వాపోయారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీటికి కొరత ఉంది కానీ, బారు-బీరుకు కొరతలేదని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారని మండి పడ్డారు. బడి-గుడి-కళాశాలల దగ్గర కూడా మద్యం అమ్మడం దారుణమని, ప్రభుత్వానికి వీటిపై నియంత్రణ లేని విషయం స్పష్టమవు తుందని ఘాటుగా విమర్శించారు.

ప్రజల వద్దకు పాలన దేవుడెరుగుగానీ, 'ప్రజల మద్యకు మద్యం' అన్న పథకాన్ని ఈ ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తుందని ఎద్దేవా చేశారు. కార్మికులు, కర్షకులు, కొంతమంది విద్యార్థులు, యువకులు మద్యానికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఇది సమాజానికి భారంగా మారిందని డా॥ లక్ష్మణ్ ఆవేదన చెందారు.

తాగి వాహనాలు నడపడం వల్ల వేలాది మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, ఆయా కుటుంబాలు బజారు పాలవుతున్నాయని వాపోయారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఇలాంటి బాధాకరమైన సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం అమ్మకాలను ప్రోత్సహించేలా అధికారులను కోరడం ప్రభుత్వ నీతిమాలిన చర్యకు నిదర్శనం అని దుయ్యబట్టారు. తక్షణమే బెల్ట్‌షాపులను తొలగించాలని, నిషేధిత ప్రాంతాలైన బడి-గుడి-కళాశాలల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను ఎత్తేయాలని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మద్య నియంత్రణ చర్యలు చేపట్టకపోతే బిజెపి రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడుతుందని డా॥ కె.లక్ష్మణ్ హెచ్చరించారు.

మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ ప్రసంగిస్తూ... రాష్ట్ర ప్రభుత్వం మద్య నియంత్రణ చర్యలు చేపట్టకపోతే మహిళల ఆగ్రహానికి గురికావల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వైఖరి మార్చు కోకపోతే జిల్లా, మండల కేంద్రాలలో ధర్నాలు, ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ యస్.వి.శేషగిరి రావు, శాసనమండలి పక్షనాయకుడు ఎన్.రాంచందర్ రావు, శాసనసభ్యుడు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శులు ఎస్. కుమార్, జాజుల గౌరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.రఘునందన్ రావు, రాష్ట్ర మీడియా కమిటీ కన్వీనర్ సుధాకర్ శర్మ వజ్జ, రాష్ట్ర కార్యాలయ కోఆర్డినేటర్ దాసరి మల్లేశం, మహిళా నాయకులు గీతామూర్తి, మల్లిక, బండారి రాధిక తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**

వర్తమానం

## అమెరికాలో వరంగల్ వాసి హత్య

# తక్షణమే స్పందించిన సుష్మా

ప్రపంచంలో భారతీయులు ఎక్కడ ఏ ఆపదలో ఉన్నా ఆదుకునేందుకు నేనున్నానంటూ ముందుకు వస్తున్నారు... కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్. తాజాగా అమెరికాలో హత్యకు గురైన వరంగల్ వాసి మామిడాల వంశీ రెడ్డి మృతదేహాన్ని తరలించే విషయంలో చొరవ చూపించారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన మామిడాల వంశీ రెడ్డి ఫిబ్రవరి 10న కాలిఫోర్నియా రాష్ట్రంలో మిల్లిపిటస్ ప్రాంతంలో హత్యకు గురయ్యాడు. ఓ డ్రగ్ వ్యసనపరుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఈ విషయం తెలిసిన వెంటనే సుష్మా స్వరాజ్ బాధిత వంశీరెడ్డి కుటుంబాన్ని స్వయంగా సంప్రదించి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వంశీ రెడ్డి తండ్రి సంజీవ్ రెడ్డికి ఫోన్ చేసి సానుభూతి వ్యక్తం చేశారు. వంశీ రెడ్డి మృతదేహాన్ని స్వదేశానికి తరలించే విషయంలో అన్నివిధాలా సహాయ సహకారాలు అందించారు. అటు సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించింది. సుష్మాస్వరాజ్ చొరవతో అమెరికా ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతదేహాన్ని త్వరితగతిన హైదరాబాద్‌కు పంపించింది. అటు హంతకుడిని కూడా అమెరికా పోలీసులు పట్టుకున్నారు.



వంశీరెడ్డి స్వస్థలం వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్. ఫిబ్రవరి 17న వంశీరెడ్డి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. వంశీరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. వంశీరెడ్డి హత్యకు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం భారత ప్రభుత్వ ప్రతినిధులు అమెరికా కాన్సుల్ జనరల్‌తో మాట్లాడినట్లు తెలిపారు. వంశీరెడ్డి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. దత్తాత్రేయతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బిజెపి వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, ఏనుగుల రాకేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






### సుష్మా జీ.. ధన్యవాదాలు!


వంశీ రెడ్డి మృతి చెందిన ఘటనపై తక్షణమే స్పందించి మృతదేహం స్వస్థలం చేరేలా కృషి చేసిన కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్‌కు బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ చేరుకున్న వంశీ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



తమ పూర్వీకుల ఘనత మీద బ్రతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు. - లాసన్

ముఖచిత్రకథనం



## నగదు రహితంగా పార్టీ విరాళాలు

# దీన్‌దయాళ్ స్ఫూర్తితో సమర్పణ దివస్





• భువన

స్వచ్ఛ భారత్ ఉద్యమం అంటే పరిసరాలను పరిశుభ్రం చేయడమే కాదు... వ్యవస్థలో వేళ్లూనుకున్న మకిలినీ నిర్మూలించడం అనేది ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్దేశం.. 'రాజకీయాల్లోనూ మార్పు రావాలి.. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు అందుతున్న విరాళాలపై మరింత పారదర్శకత ఉండాలి.. ఈ దిశగా మనపార్టీనే మొదటి అడుగు వేయాలి..' అన్న కోజికోడ్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నరేంద్రమోదీ వ్యాఖ్యలు ఈ సందేశమే ఇస్తున్నాయి. స్వచ్ఛ రాజకీయాల దిశగా తమవంతు తోడ్పాటుగా బిజెపి తెలంగాణ విరాళాల సేకరణలో పారదర్శకతకు పెద్దపీట వేసింది. ఇందుకు ఏకాత్మ మానవవాద సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి రోజే శ్రీకారం చుట్టింది. ఆ త్యాగమూర్తి బలిదానానికి చిహ్నంగా నిర్వహించుకునే సమర్పణ దివస్ స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ నగదు రహిత విరాళాలు స్వీకరించి రాజకీయ సంస్కరణల ఆద్యుడైన దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నిజమైన నివాళి అర్పించింది.

ఆధునిక వైద్యం శరీరాన్ని స్వస్థత పరచాలని చూస్తున్నది మనస్సూ, శరీరం ఒక్కటే... మనస్సును వదిలేసి చేసే వైద్యం తీవ్ర పొరపాటు. – ప్లేటో

అవినీతిని అంతమొందించాలి.. పారదర్శకతకు పెద్దపీట వేయాలి.. అధికారం చేపట్టింది మొదలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న ప్రతినిర్ణయం, చేపట్టిన ప్రతి కార్యక్రమం, వేసిన ప్రతి అడుగూ ఈ దిశగానే సాగింది. పాలనలో పారదర్శకతను తీసుకురావడం ఎంత ముఖ్యమో.. రాజకీయ పార్టీల్లోనూ తీసుకురావడం అంతే ముఖ్యమని మోదీ భావించారు. అందుకే పాలనా సంస్కరణలతో పాటూ.. రాజకీయ సంస్కరణలనూ ప్రవేశపెడుతున్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాల్లో పారదర్శకతను తీసుకొచ్చేందుకు నగదు రూపంలో ఇచ్చే విరాళాల పరిమితిని 2 వేల రూపాయలకు కుదించి.. చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది నరేంద్రమోదీ ప్రభుత్వం.



పురుషులందు పుణ్య పురుషులు వేరయా అన్నట్టు అవినీతిలో రాజకీయ పార్టీల అవినీతి వేరు. ఈ ఒక్క అవినీతి అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తుంది. ఇతర అవినీతి, అక్రమాలకు కారణమవుతుంది. ఎన్నికల వేళ అక్రమాలు ఏరులై పారుతోంది. నిబంధనలను బేఖాతరు చేస్తూ విజయం కోసం అభ్యర్థులు మంచినీళ్లలా ఖర్చు పెడుతున్నారు. గెలిచిన తర్వాత అక్రమార్జనకు తెరదీస్తున్నారు. ఫలితంగా స్కాములు పుట్టు కొస్తున్నాయి. దేశ ఖజానాకు చిల్లు పడుతుంది. ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధికి వెచ్చించాల్సిన సొమ్ము అవినీతిపరుల, అక్రమార్కుల జేబుల్లోకి చేరుతున్నాయి.

రాజకీయ పార్టీలకు అంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుందంటే... టక్కున వచ్చే సమాధానం విరాళాలు..! అసంబంద్ధ ప్రయోజనాలు ఆశించే కొందరు 'పెద్దమనుషులు' రాజకీయ పార్టీలకు భారీగా విరాళాలు ఇస్తున్నారు. అందుకు ప్రతిఫలంగా ఆయా పార్టీలు కూడా తగినవిధంగా రుణం తీర్చుకుంటున్నాయి. ఇప్పటివరకు ఉన్న

## హైదరాబాద్ నుంచే సంస్కరణలు

సమర్పణ దివస్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి ఎం.వెంకయ్య నాయుడు దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅ అర్పించారు. పార్టీకి రూ.10 వేల విరాళాన్ని డిజిటల్ విధానంలో అందించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... రాజకీయ పార్టీలు ఎప్పుడూ ప్రజలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. అవినీతికి తావులేని రాజకీయాల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంస్కరణలకు ప్రయత్నిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రూ.2 వేలు మించితే పార్టీలకు విరాళాలను చెక్కు రూపంలో లేదా డిజిటల్ విధానంలో అందజేయాలని ఇటీవల బడ్జెట్‌లో స్పష్టం చేశారన్నారు. దేశ భక్తి అంటే భౌగోళిక స్వరూపానికి పూజలు చేయడం కాదని.. పేదలను ప్రేమించడం, ఆపన్నులను ఆదరించడమని పేర్కొన్నారు. ఇప్పుడు మోదీ చేస్తున్నది అదేనన్నారు. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలనే దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాన్ని పుణికిపుచ్చుకొని అనేక సంక్షేమ



పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రాజకీయ ప్రక్షాళనకు నరేంద్రమోదీ 2014 ఎన్నికలకు ముందే నాంది పలికారన్నారు. హైదరాబాద్ లోని ఎల్.బి.స్టేడియంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ఎన్నికల ప్రచారసభతో కొత్త ఒరవడి సృష్టించారన్నారు. బహిరంగ సభలకు డబ్బులిస్తే వస్తారు అనే నానుడి నుంచి విరాళాలిచ్చి సభకు వచ్చే సంస్కృతిని ప్రారంభించారన్నారు. ఒక్క రాజకీయాల్లోనే కాకుండా.. అన్ని రంగాల్లో ప్రధాని సంస్కరణలు తీసుకువస్తున్నారని.. ఈ పరిణామాలను కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందని ఆరోపించారు. పేదరికం పెద్ద హింస అని ఆనాడే జాతిపిత గాంధీజీ అంటే.. ఆయన సిద్ధాంతాలను, విధానాలను వదిలేసి.. 'పేదలకు మాటలు, పెద్దలకు మూటలు'లా కాంగ్రెస్ పార్టీ పరిపాలించందని అన్నారు. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు సొంతమయ్యిందన్నారు. అందుకే ప్రతిపక్షాలు కూడా ఏమీ మాట్లాడలేకపోయాయన్నారు. ■

# ఆలోచనలు గొప్పగా ఉండాలి

రాజకీయ నాయకుల ఆలోచనలు గొప్పగా... జీవితం సామాన్యంగా ఉండాలని సమర్పణ దివస్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. వ్యక్తులు, కుటుంబాలతో నడిచే పార్టీలు దేశానికి పనికిరావన్నారు. కాంగ్రెస్‌లోనే కాకుండా.. యూపీ, తమిళనాడులలో ఇలాంటి రాజకీయాలవల్లే సంక్షోభాలు తలెత్తుతున్నాయన్నారు. సిద్ధాంతాలు ఆధారంగా చేసుకొని కొనసాగే రాజకీయాలు రావాలని అభిలషించారు. రాజకీయాల్లో కోటీశ్వరులు మాత్రమే ఉంటారన్న భావనను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. రెండున్నరేళ్ల మోదీ



పాలనలో ఒక్క కుంభకోణం కూడా చోటుచేసుకోలేదని గుర్తు చేశారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ రూ.51,116ను చెక్కు ద్వారా పార్టీకి విరాళమిచ్చారు.■



నియమ నిబంధనల్లో లొసుగుల వల్ల రాజకీయ పార్టీల విరాళాలపై పారదర్శకత లోపించడం ఇలాంటి తెరచాటు వ్యవహారాలకు ఆస్కారం కల్పించింది. తెర వెనుకే ఉండే పెద్దమనుషులు అసంబద్ధ ప్రయోజనాలు పొంది కోట్లు కూడబెడుతున్నారు.

రాజకీయాల్లో పెరుగుతున్న ఈ తరహా అవినీతిపై మేధావులు, ప్రజాస్వామ్యవాదులే కాదు సామాన్య ప్రజలు సైతం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు అందే విరాళాలపై పారదర్శకత ఉండాలని సమాజంలోని అన్ని వర్గాలు పట్టుబడుతున్నాయి. ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు సైతం అంగీకరిస్తున్నాయి. కానీ ఆ దిశగా చేపట్టిన చర్యలంటూ ఏమీ లేవు. 125 సంవత్సరాల చరిత్ర ఉందని, హక్కుల పోరాటమే మా పథమని చెప్పుకునే పార్టీలేవీ ఈ సాహసం చేయలేకపోయాయి. కానీ నరేంద్ర మోదీ పిల్లి మెడలో గంట కట్టారు. రాజకీయ పార్టీలు పొందే విరాళాలు 2వేల రూపాయలను మించితే నగదు రహితంగానే ఉండాలన్న నిబంధనతో రాజకీయ సంస్కరణలో కీలక ముందడుగు వేశారు.

నల్లధనం, నకిలీనోట్లు, ఉగ్రవాదంపై యుద్ధం ప్రకటిస్తూ పెద్దనోట్లు రద్దు చేసిన మోదీ... 'ఈ పోరాటం ఆగబోదు..' అని విస్పష్టంగా చెప్పారు. అనడమే కాదు ఆచరణలోనూ చూపెట్టారు. రాజకీయ ప్రక్షాళనపై దృష్టి పెట్టారు. పార్టీలకు వచ్చే విరాళాల్లో పారదర్శకత తీసుకురావడంలో బిజెపి ముందుండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకత్వం సైతం ఆ దిశగానే చర్యలకు ఉపక్రమించింది. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ బలిదానం జరిగిన ఫిబ్రవరి 11నే శ్రీకారం చుట్టింది.


### నగదు రహిత విరాళాలు

విశ్వజనీనమైన, ప్రస్తుత కాలానికీ ఆమోద యోగ్యమైన ఏకాత్మ మానవవాదాన్ని ప్రవచించిన దీన్‌దయాళ్ ఉపాధ్యాయ త్యాగానికి మరోపేరు. చిన్నతనం లోనే జాతీయవాదానికి ప్రేరేపితుడైన ఉపాధ్యాయ భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు సర్వం సమర్పించారు. పంక్తి చిట్టచివరను ఉన్న వ్యక్తికి మొదట న్యాయం జరగాలన్న అంత్యోదయ భావనకు జీవం పోసిన ఆ మహనీయుడిని కొన్ని దుష్టశక్తులు పొట్టన పెట్టుకున్నాయి. తుదిశ్వాస వరకూ దేశం కోసం పాటుపడిన ఆ త్యాగజీవి అమరుడైన రోజును సమర్పణ దివస్‌గా జరుపుకోవాలని బిజెపి నిర్ణయించింది. ఆ రోజు బిజెపి కార్యకర్తలు, మద్దతుదారులు, సానుభూతిపరులు తమ శక్తి కొలది పార్టీకి విరాళం ఇచ్చి జాతీయవాద ఉద్యమానికి తోడ్పాటును అందించాల్సిందిగా అభ్యర్థించింది.

జాతీయ పార్టీ పిలుపునందుకున్న బిజెపి తెలంగాణ శాఖ సమర్పణ్ దివస్ స్ఫూర్తిని

# పారదర్శకత పెంచేందుకే సంస్కరణలు


దేశానికి అవినీతిరహిత పాలన, మచ్చలేని నాయకత్వం అందించిన ఘనత బిజెపికే దక్కుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ అన్నారు. సమర్పణ దివస్‌లో ప్రసంగిస్తూ... పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సంస్కరణలు తీసుకొస్తు న్నారని తెలిపారు. గ్రామీణులు, పేదలు, రైతులు, కార్మికులు, పీడితులు, దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని చెప్పారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు దక్కాలనే లక్ష్యంతో మోదీ పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. అందుకే దేశంలో రోజురోజుకు మోదీకి ఆదరణ పెరుగుతుందని చెప్పారు. పెద్దనోట్ల రద్దు విషయంలోనూ తాత్కాలికంగా ఇబ్బందులు ఎదురైనా ప్రజలు మోదీ వెంటే ఉన్నారని



తెలిపారు. ప్రభుత్వంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా కూడా పార్టీలోనూ మార్పులు తీసుకొ స్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే రూ. 2వేలకు మించి వచ్చే విరాళాలను నగదు రహితంగానే స్వీకరించాలని ఆదేశించారని తెలిపారు. పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం మేరకు బిజెపి తెలంగాణ రూ. 2వేలకు మించి వచ్చే విరాళాలను డిడి, చెక్కు, డిజిటల్ రూపంలో స్వీకరిస్తుందని, రూ. 2వేల లోపు విరాళాన్నే నగదు రూపంలో తీసుకుంటుందని వివరించారు. పార్టీ నిర్ణయాన్ని మొట్టమొదటగా అమలు చేసిన ఘనత బిజెపికే దక్కుతుందని స్పష్టం చేశారు. ■

చాటుకుంది. దీన్‌దయాళ్‌కు నివాళులు అర్పిస్తూ ఫిబ్రవరి 11న హైదరాబాద్ నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ స్కూల్‌లో సమర్పణ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎం.వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమం డలి పక్షనేత ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, ఎమ్మెల్యేలు చింతల రాంచంద్రారెడ్డి, ఎన్‌వీఎస్ ఎస్ ప్రభాకర్, రాజాసింగ్, పార్టీ సీనియర్ నేతలు ఇంద్రసేనారెడ్డి, వెంకటరమణి తదితర నేతలు పాల్గొన్నారు. జంటనగరాల నుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ సమర్పణ్ దివస్‌లో భాగస్వాములయ్యారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు తమ వంతు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. నరేంద్రమోదీ తీసుకొచ్చిన రాజకీయ సంస్కరణల్లో భాగంగా బిజెపి తెలంగాణ శాఖ విరాళాలను నగదు రహితంగానే స్వీకరించింది. 2వేల లోపు వచ్చిన విరాళాలను మాత్రమే నగదు రూపంలో తీసుకుంది. కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు సైతం 10వేల రూపాయలను డిజిటల్ రూపంలోనే అందించారు. 2 వేల రూపాయలు మించి విరాళం ఇచ్చినవారు తప్పనిసరిగా డీడీ, చెక్, డిజిటల్ రూపంలోనే సమర్పించారు. రాజకీయ ప్రక్షాళనకు మద్దతుగా విరాళాల సేకరణలో బిజెపి తెలంగాణ పారదర్శకతకు పట్టం కట్టింది. కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. స్వచ్ఛ రాజకీయ ఉద్యమానికి ఊపిరిలూదింది. ■



ఫిబ్రవరి 11న దీన్‌దయాళ్ వర్ధంతి పురస్కరించుకొని నల్గొండ బిజెపి జిల్లా కార్యాలయంలో దీన్‌దయాళ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహా రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దశ తిరిగిన ఎఫ్‌టిఐఐ

• దేవీదాస్ దేశ్‌పాండే

ఒకప్పుడు వామపక్షవాదులకు, నక్సలైట్లకు కంచుకోటగా ఉన్న భారత సినిమా, టెలివిజన్ సంస్థ దశ అద్భుతంగా తిరిగింది. అడ్డదిడ్డంగా కనిపించిన ఆ సంస్థ జాతీయ భావాలకు నిలయంగా మారనుంది. గతంలో మద్యానికి, ఉదారవాదానికీ నిలయంగా ఉన్న ఆ సంస్థ జాతీయవాదానికి ఆలవాలంగా తయారైంది. కొద్ది కాలం కిందట జాతీయ పతాకానికి అవమానం జరిగిన చోట జనవరి 26న దీనికి పూర్తిగా భిన్నమైన దృశ్యం కనిపించింది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం రోజున పూణెలో చాలా మంది ఎఫ్‌టిఐఐలోని సెల్యులార్ జైలు నమూనాను దర్శించారు.

ఎఫ్‌టిఐఐ అండమాన్ జైలు నమూనాను రూపొందించింది. అది అండమాన్ జైలులో గడిపిన వారికి ఘటించిన శ్రద్ధాంజలి. 50 అడుగుల పొడవు, 22 అడుగుల వెడల్పు, 14 అడుగుల ఎత్తు ఉన్న ఈ నమూనా అచ్చంగా అండమాన్ జైలును తలపించేట్టుగా ఉంది. ఇందులో సావర్కార్ ఉన్న జైలు గది, నూనె మిల్లు (కోలు) మొదలైనవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సావర్కార్ ఉన్న గది ఉరి తీయడానికి ఉద్దేశించిన వారిని ఉంచే గదికి ఎదురుగా ఉంది. ఈ నమూనా సెల్యులార్ జైలులోని భయంకర జ్ఞాపకాలకు నిదర్శనం. కళా దర్శకత్వం, ప్రొడక్షన్ డిజైన్ విభాగానికి అధిపతి అయిన అశుతోశ్ కవీశ్వర్, ఆయన విద్యార్థులు కలిసి ఈ నమూనాను తయారు చేశారు అని ఎఫ్‌టిఐఐ చిత్ర పరిశ్రమ అధికారి డా॥ చంద్రశేఖర్ జోషి తెలియజేశారు.

70 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్యాగాలను 'జ్ఞాపకం చేసుకోండి' (యాద్ కరో ఖుర్బానీ) అని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం స్ఫూర్తితో ఈ నమూనాను నిర్మించినట్టు ఆచార్య కవీశ్వర్ చెప్పారు. 2016 ఆగస్టు 15న జలియన్‌వాలాబాగ్ నమూనాను తయారు చేశామని కవీశ్వర్ అన్నారు. అదే విధంగా గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెల్యులార్ జైలు నమూనా రూపొందించామని ఆయన తెలియజేశారు. ప్రొఫెసర్లు, విద్యార్థులు, సిబ్బందితో కూడిన 40 మంది బృందం కలిసి దీన్ని తయారు చేశామని చెప్పారు. ఈ నమూనా తయారు చేయడానికి నెల రోజులు పట్టిందని ఆయన అన్నారు. జనవరి 31 వరకు దీన్ని ప్రదర్శిస్తామని చెప్పారు.

మృత వీరులను, స్వాతంత్ర్య సమర యోధులను ఎఫ్‌టిఐఐలో గుర్తు చేసుకున్న సందర్భాలలో ఇది రెండవది. ఎఫ్‌టిఐఐ గేటు దగ్గర దీనిని జనం సందర్శనార్థం ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధాన ఆకర్షణ మాత్రం సావర్కార్‌ను నిర్బంధించిన సెల్లే.

అయిదు దశాబ్దాలపాటు కేవలం సినీ రంగంవారికే పరిమితమైన ఎఫ్‌టిఐఐ గత సంవత్సరం నుంచి సామాన్య జనానికి కూడా అందుబాటులోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది సాధ్యమైంది. అయితే ప్రతిఘటన మాత్రం తప్పలేదు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌టిఐఐ పాత పాలక మండలి స్థానంలో కొత్త పాలక మండలిని నియమించినప్పుడు విద్యార్థులమని చెప్పుకునే వారు "నియంతృత్వం, ఫాసిజం" అని యాగీ చేసి వాతావరణాన్ని కలుషితం చేశారు. గజేంద్ర చౌహాన్ నాయకత్వంలోని యాజమాన్య సంఘం బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పరిస్థితి మారడం మొదలైంది. ఎఫ్‌టిఐఐలో ఓపెన్ డేస్ నిర్వహించడం మొదలు పెట్టినప్పటి నుంచి ఈ మార్పు కనిపించింది.

> **"ఈ సంస్థతో సమస్య ఏమిటంటే ఇది విద్యా సంస్థల జాబితాలో లేదు. అందువల్ల నిర్దిష్టమైన పాఠ్య ప్రణాళిక రూపొందించడం కష్టం. అందువల్ల నక్సలైట్లు, వామపక్షాల వారు ఈ లొసుగును వినియోగించుకుని సంవత్సరాల తరబడి ఇక్కడే తిష్ట వేస్తారు."**

"2016 సెప్టెంబర్ 17, 18న ఓపెన్ డేస్‌ను విజయవంతం చేసినందుకు పౌరులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సంస్థ ఆవరణలో అపూర్వమైన ఉత్సాహం కనిపించింది. బడి పిల్లల దగ్గర నుంచి 80 ఏళ్లు దాటిన వారి వరకు, కళాశాల విద్యార్థులు (కొల్హాపూర్, బారామతి, థానె వంటి సుదూర ప్రాంతాల నుంచి కూడా) ఎఫ్‌టిఐఐ సందర్శించారు," అని చౌహాన్ తెలియజేశారు. ఎఫ్‌టిఐఐకి గొప్ప గత చరిత్ర ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది. ఈ సంస్థను దేశంలోకెల్లా ఉత్తమ సినీ, టీవీ సంస్థగా భావిస్తారు. అయితే ఈ సంస్థ పౌరులందరికీ అందుబాటులో ఉండేది కాదు.

"ఎఫ్‌టిఐఐ చరిత్రలో మొట్టమొదటి సారి ఓపెన్ డేస్ నిర్వహించాం. కాని 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంస్థకు రెండు రోజులే ఓపెన్ డేస్ నిర్వహించడం చాలదు. మహారాష్ట్రలోని పౌరులు, ప్రజలు ఈ సంస్థను సందర్శించడానికి అవకాశం ఉండాలి. భవిష్యత్తులో ఇలాంటి ఓపెన్ డేస్ మరిన్ని నిర్వహిస్తాం. కేవలం ప్రజల కోసమే కాక నగరంలోని ఇతర సంస్థలకు కూడా ఎఫ్‌టిఐఐ అందుబాటులో ఉంచుతాం," అని చౌహాన్ తెలియజేశారు.

ఎఫ్‌టిఐఐలో మార్పులు తీసుకురావాలని ప్రయత్నించినప్పుడు ఆ సంస్థ స్వభావం ఎలా ఉంది? దీనికోసం మరో చోటకు వెళ్లి తెలుసుకోవాల్సిన అవసరం లేదు. "నన్ను నా ఆఫీసు గదిలో విద్యార్థులు 8 నుంచి 10 గంటల పాటు 2015 ఆగస్టు 17న నిర్బంధించారు. ఆరుగురిని లోపలికి రమ్మంటే 50 మంది దూసుకొచ్చారు. 'అంచనా' అన్న ఎజెండాపై నేను నా అభిప్రాయం చెప్పినప్పుడు నన్ను బయటకు వెళ్లనివ్వబోమని చెప్పారు. ముందు నేను పోలీసులను పిలవాలని అనుకోలేదు. కాని 3-4 గంటల తర్వాత పోలీసులను పిలవాల్సి వచ్చింది. ప్రశ్నలతో నన్ను వేధించారు. నానా మాటలు అన్నారు. అడిగిన ప్రశ్నే అడిగారు. నా నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని బలవంత పెట్టారు. అగౌరవకరంగా మాట్లాడారు. (తమ ప్రశ్నలకు బదులివ్వకపోతే నేను అసమర్థుడినని, చేతగాని వాడినని అన్నారు). నేను పోలీసులకు ఇదే మాట చెప్పాను." ఎఫ్‌టిఐఐకి కొత్త డైరెక్టర్‌గా నియమితుడైన ఐఎఎస్ అధికారి




# సమాజ శ్రేయస్సుకు విభిన్న ఆలోచన

●నవనీత్ ఆనంద్

అసోం ఆరోగ్య శాఖ మంత్రి ఫిబ్రవరి 7న ప్రకటించిన రెండు వినూత్న పథకాలు ఎప్పుడూ రాజకీయ వార్తలలో మునిగి తేలుతూ ఉండే మీడియా దృష్టికి వచ్చి ఉండకపోవచ్చు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదిస్తూ రెండు పథకాలు ప్రకటించారు.

బాలికలు ఉన్నత విద్య కొనసాగించడానికి వీలుగా హై స్కూల్‌లో అత్యధిక మార్కులు సంపాదించిన వెయ్యి మందికి ద్విచక్ర వాహనాలు అందజేయనున్నట్టు అసోం ఆరోగ్య శాఖ మంత్రి హిమంత బిస్వ శర్మ ప్రకటించారు. రెండో పథకం ఏమిటంటే తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థల, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల వేతనాలను నేరుగా వారి తల్లిదండ్రులకే అందజేస్తారు. చాలా మందికి ఇవి మరో కొత్త విధానాలుగా కనిపించవచ్చు. కాని సామాజిక శాంతిని పాదుకొల్పేందుకు ఈ పథకాలు ఉపకరిస్తాయని గ్రహించాలి.

తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పోషించడం లో కొంతమంది నిర్లక్ష్యం కనబరుస్తాం. ఇలాంటి సంఘటనలు గ్రామీణ ప్రాంతాల కన్నా పట్టణ ప్రాంతాలలోనే ఎక్కువ. తల్లిదండ్రులను బాగా చూసుకోవడం పిల్లల బాధ్యత అయినప్పటికీ పట్టణాలు పెరగడం, ఆధునీకరణ వల్ల ఈ విలువలు అడుగంటుతున్నాయి. దీనివల్ల వయసు మళ్లిన వారు నిర్లక్ష్యానికి గురవు తున్నారు.

హెల్పేజ్ ఇండియా 2014 నాటి నివేదిక ప్రకారం 60 ఏళ్లు దాటిన వారు మన దేశంలో 9.8 కోట్ల మంది ఉన్నారు. 2021 నాటికి వీరి సంఖ్య 14.3 కోట్లకు చేరనుంది. వీరిలో 51 శాతం మంది మహిళలే ఉంటారు. దేశ జనాభాలోని ప్రతి పది మందిలో ఒకరు వయసు మళ్లిన వారై ఉంటారు. వారిని నిర్లక్ష్యం చేస్తే సమాజ సంక్షేమం దెబ్బ తింటుంది. అసోం ప్రభుత్వం సంకల్పించిన ఈ పథకం వయసు మళ్లిన వారికి ఊరట కలిగిస్తుంది. “వయసు మళ్లిన వారి సంఖ్య సమాజంలో పెరుగుతూ ఉంటుంది. వీరికి సంస్థాగతంగానే కాక కుటుంబ చట్రంలో కూడా తగిన రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది” అని శర్మ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. దీనికోసం అసోం ప్రభుత్వం ఈ ఏడాది చట్టం చేయాలనుకుంటోంది.

నిరుద్యోగం, వృద్ధాప్యం, జబ్బు లాంటివి ఉన్నప్పుడు వారికి రాజ్య వ్యవస్థ సహాయపడాలని రాజ్యాంగంలోని 41 వ అధికరణ చెప్తున్నప్పటికీ విధానపరమైన నిర్ణయం ఏదీ లేదు కనక అసోం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మెచ్చుకోదగింది.

బాగా చదువుకునే బాలికలకు ద్విచక్ర వాహనాలు సరఫరా చేయాలనే ఉద్దేశం ఉదాత్తమైంది. దీని వల్ల వారికి సాధికారికత కల్పించవచ్చు. బాలికలు ఉన్నత విద్య అభ్యసించడానికి ఈ పథకం దోహదం చేస్తుంది. దీనివల్ల సమానత్వం సాధ్యమవుతుంది. బాలికలు ఉన్నత విద్య అభ్యసించేట్టు చేయడానికి ఇలాంటి విధానాలు ఉపకరిస్తాయి. ■

**నిరుద్యోగం, వృద్ధాప్యం, జబ్బు లాంటివి ఉన్నప్పుడు వారికి రాజ్య వ్యవస్థ సహాయపడాలని రాజ్యాంగంలోని 41 వ అధికరణ చెప్తున్నప్పటికీ విధానపరమైన నిర్ణయం ఏదీ లేదు కనక అసోం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మెచ్చుకోదగింది.**

---

ప్రశాంత్ పత్రిబే వ్యథ ఇది. పుణె పోలీసు స్టేషన్‌లో ఆయన నమోదు చేయించిన ప్రాథమిక దర్యాప్తు నివేదికలో ఈ అంశాలే ఉన్నాయి. ఆ మరుసటి రోజున ఇదే విషయాన్ని ఆయన గద్గద స్వరంతో చదివి వినిపించడం చూస్తే ఆయన అనుభవించిన మానసిక క్షోభ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. పైన పేర్కొన్న విద్యార్థుల ఆందోళన, అఘాయిత్యం డైరెక్టర్‌ను దూషించడంతో ఆగలేదు. ఆ సంస్థ ఉన్నత ప్రమాణాలు గలదని, అక్కడ మేధాపరమైన స్వేచ్ఛ ఉందని చెప్పే విద్యార్థులే ఈ వేధింపులకు దిగారు. విద్యార్థులు డైరెక్టర్ కార్యాలయంలో ఫర్నీచర్, టెలిఫోన్లు, తీగలు, కంప్యూటర్లు ధ్వంసం చేశారు. అయినా తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశామని చెప్పుకొన్నారు.

కొత్తగా కార్యవర్గ సభ్యుడుగా నియమితుడైన రాహుల్ షోలాపూర్కర్ గత ఏడాది విలేకరులతో ముచ్చటిస్తూ ఇలా అన్నారు. “ఈ సంస్థతో సమస్య ఏమిటంటే ఇది విద్యా సంస్థల జాబితాలో లేదు. అందువల్ల నిర్దిష్టమైన పాఠ్య ప్రణాళిక రూపొందించడం కష్టం. అందువల్ల నక్సలైట్లు, వామపక్షాల వారు ఈ లొసుగును వినియోగించుకుని సంవత్సరాల తరబడి ఇక్కడే తిష్ట వేస్తారు.”


రెండు దశాబ్దాల కిందట విద్యార్థులు జాతీయ పతాకాన్ని అగౌరవపరచిన ఉదంతాన్ని కూడా షోలాపూర్కర్ వివరించారు. “పతాకా విష్కరణ జరిగిన తర్వాత విదేశాలకు వెళ్లవలసి ఉన్నందు వల్ల అప్పటి సంస్థ చైర్మన్ విమానంలో ఢిల్లీ వెళ్లి పోయారు. అయితే ఈ పతాకాన్ని సాయంత్రం అవనతం చేయడానికి ముందే విద్యార్థులు జాతీయ పతాకాన్ని అగౌరవ పరిచారు. దాని వల్ల ఆయన తన విదేశీ పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకుని వెంటనే తిరిగి వచ్చారు” అని ఆయన అన్నారు.

ఇటీవలి పరిణామాలను ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చూడాలి. అందువల్ల వామపక్షాలు గుప్పెట్లో పెట్టుకున్న ఈ సంస్థలో కాలాపానీని కళ్లకు కట్టినట్టు చూపించడం మామూలు విషయం కాదు. కొద్ది రోజుల కిందట ఈ సంస్థ ఆవరణ గోడల నిండా సంస్థ అధ్యక్షుడి చౌహాన్‌ను, ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని దూషిస్తూ వ్యంగ్య చిత్రాలు గీశారు. చరిత్రాత్మకమైన ప్రభాత్ స్టూడియో, డైరెక్టర్ కార్యాలయం గోడల మీద గీసిన ఈ వ్యంగ్య చిత్రాలు చూస్తే తప్ప పరిస్థితి తీవ్రత అంతు పట్టదు. మొరటు నినాదాల గురించి చెప్పక్కర్లేదు. అదే ఆవరణలో ప్రస్తుతం దేశభక్తితో కూడిన నినాదాలు వినిపిస్తు న్నాయంటే పరిస్థితి పూర్తిగా మారిపోయిందని అర్థం. ఒక ఎర్ర కోట కూలిపోయిందని ఇప్పుడే చెప్పడం సాధ్యం కాకపోవచ్చు. కాని వామపక్షాల కుదుళ్లు కదిలాయని మాత్రం ఖాయంగా చెప్పవచ్చు. ■



పరుల సేవలో శరీరాలు శిథిలమైన వారు ధన్యులు. - వివేకానంద

వర్తమానం





### మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా

# యువమోర్చా ఉద్యమం


అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్రంలో మతపరమైన రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలన్న టీఆర్ఎస్ ప్రభుత్వంపై బిజెపి యువమోర్చా ఒంటికాలిపై లేచింది. యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా తెలంగాణవ్యాప్తంగా సంతకాల సేకరణోద్యమం చేపట్టింది. ఫిబ్రవరి 5న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ సంతకాల సేకరణను లాంఛనంగా ప్రారంభించారు. యువమోర్చా చేపట్టిన ఈ సంతకాల సేకరణకు అన్ని వర్గాల నుంచి విశేష మద్దతు వస్తోంది. మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున ప్రజలు సంతకాలు పెట్టారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ మాట్లాడుతూ... తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం మతపరమైన రిజర్వేషన్లను తీసుకువచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఓట్లతో సంబంధం లేకుండా దేశహితం కోసం మతపరరిజర్వేషన్లను బిజెపి అడ్డుకొని తీరుతుందని స్పష్టం చేశారు.

సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు తావులేదని కుండబద్దలు కొట్టారు. రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం మతపరమైన రిజర్వేషన్లు తీసుకురావడాన్ని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. మతపరమైన రిజర్వేషన్లను గతంలోనే హైకోర్టు తిరస్కరించిందని స్పష్టం చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం టిఆర్ఎస్ మతపరమైన రిజర్వేషన్లను ప్రజల మధ్యకు తీసుకురావడం సమంజసం కాదని హెచ్చరించారు.

ఎన్నో సామాజిక వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని, ఎస్టీల కోసం 12 శాతం రిజర్వేషన్లు తీసుకువస్తామని చెప్పి ఇప్పుడు ఆ విషయాన్నే మరచిపోయిందని మండిపడ్డారు. సుధీర్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లింలలో పేదరికం ఉందని చెప్పి ఇతర వర్గాలకు అన్యాయం చేస్తూ 12 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని మతాలలో, అన్ని కులాలలో పేదలు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదన్నారు. చట్టబద్ధత లేని సుధీర్ కమిటీ సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలపడం సబబు కాదన్నారు.

లౌకికవాదులుగా చెప్పుకునే టిఆర్ఎస్ ఏ విధంగా మతపరమైన రిజర్వేన్లను తీసుకు వస్తుందని ప్రశ్నించారు. సామాజిక వివక్ష, కులాలు లేని ముస్లింలకు ఏ విధంగా రిజర్వేషన్లు కల్పిస్తారని దుయ్యబట్టారు. టిఆర్ఎస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోతున్నదని, పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు లక్షకు పైగా ఉద్యోగాలు, దళితులకు మూడెకరాల భూమి లాంటి సహా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను పేదలకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిపై ప్రజల దృష్టి మళ్లించేందుకే మతపరమైన రిజర్వేషన్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని లక్ష్మన్ హెచ్చరించారు.




రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సంతకాల సేకరణోద్యమంలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు, నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

హృదయానికి, మెదడుకు సంఘర్షణ కలిగినప్పుడు హృదయాన్ని అనుసరించు. – వివేకానంద

# జోరుగా సంతకాల సేకరణ

మతపరమైన రిజ్వేషన్లకు వ్యతిరేకంగా బీజేవైఎం చేపట్టిన సంతకాల సేకరణోద్యమానికి ప్రజల నుంచి విశేష మద్దతు వచ్చింది. తెలంగాణవ్యాప్తంగా వాడవాడలా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారు. బిజెపి జాతీయ నాయకుల నుంచి బూత్‌స్థాయి కార్యకర్త వరకు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజ్యాంగ విరుద్ధమైన మతపరమైన రిజర్వేషన్ల కారణంగా కలిగే దుష్పరిమాణాలను ప్రజలకు వివరించారు.

-జనసందేశ్ ప్రతినిధి


ఫిబ్రవరి 5న కామారెడ్డిలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ సంతకం చూస్తూ


ఫిబ్రవరి 12న అంబర్‌పేటలో బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి సంతకం చేస్తూ


ఫిబ్రవరి 14న హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 5న హైదరాబాద్ హస్తినాపూర్‌లో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 5న మహబూబ్‌నగర్‌లో అధికార ప్రతినిధి రఘునందన్ రావు సంతకం చేస్తూ


ఫిబ్రవరి 5న మహబూబ్‌నగర్‌లో బిజెపి సీనియర్ నేత నాగూరావు నామోజీ సంతకం చూస్తూ


ఫిబ్రవరి 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 5న జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బి.భాస్కర్ ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 5న నిజామాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ/ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి ఆధ్వర్యంలో


నల్గొండలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 5న జనగాం జిల్లా అధ్యక్షుడు కె.వి.ఎల్.ఎన్.రెడ్డి ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 5న మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 12న హైదరాబాద్ ఉప్పల్‌లో ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ ఆధ్వర్యంలో


రాజేంద్రనగర్‌లో బీజేవైఎం అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 12న సిద్దిపేటలో


ఫిబ్రవరి 5న వికారాబాద్‌లో


ఫిబ్రవరి 5ప వనపర్తిలో జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 14న వరంగల్ రూరల్ జిల్లాలో


ఫిబ్రవరి 14 వరంగల్ అర్బన్ జిల్లా ముల్కనూరులో


ఫిబ్రవరి 6న భువనగిరిలో బీజేవైఎం అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 6న హైదరాబాద్ సనత్ నగర్‌లో ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు ఆధ్వర్యంలో


ఫిబ్రవరి 9న మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ సంతకం చేస్తూ


ఫిబ్రవరి 17న మహబూబ్‌నగర్ మరికల్ బీజేవైఎం ఆధ్వర్యంలో


కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపెల్లి గ్రామంలో సంతకాల సేకరణ


రంగారెడ్డి జిల్లా అల్మాస్‌గూడలో జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో


నల్గొడ జిల్లా మిర్యాలగూడలో


నల్గొండ జిల్లా చింతపల్లిలో


సంతకాల సేకరణకు మద్దతుగా ఆటో డ్రైవర్



వ్యర్థమైన మాటలు వేల కన్నా, సార్థకమైన మాట ఒక్కటి చాలు. - గౌతమ బుద్ధుడు

అసూయ అగ్నికణం వంటిది. అది అంటుకున్న వారిని దహించేస్తుంది. - గౌతమ బుద్ధుడు




# ఈ పోరాటంలో వెనక్కి తగ్గను



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధానమంత్రి ఉభయ సభల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా పెద్దనోట్ల రద్దుకు గల కారణాలను, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ విపక్షాలపై వాగ్బాణాలు సంధించారు. తన వాగ్ధాటితో విపక్షాలను కట్టడి చేసిన మోదీ హాస్యచతురత కనపరుస్తూనే చురకలు అంటించారు. పార్లమెంటులో మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే చూద్దాం.

"సాధారణంగా దీపావళి పండుగ సమయంలో ముమ్మరంగా సాగే వ్యాపారం ఆ తర్వాత మందగిస్తుంది. అందుకే నోట్ల రద్దు నిర్ణయం వెల్లడికి గత నవంబరు 8వ తేదీని ఎంచుకున్నాం. ఆ నిర్ణయానికి అది కచ్చితమైన సమయమే. ఆర్థిక రంగం రాణిస్తున్న సమయంలో ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నామని కొందరు అంటున్నారు. కానీ అదే సరైన సమయం. ఆర్థిక రంగం బలంగా ఉన్నప్పుడు కాకుండా బలహీనంగా ఉన్నప్పుడైతే ఇలాంటి నిర్ణయాలను విజయవంతంగా అమలు చేయగలిగేవాళ్లమే కాదు."

"ఒక రోగికి శస్త్రచికిత్స చేయాలంటే వైద్యుడు ముందుగా ఇతర అంశాలన్నింటినీ తనిఖీ చేస్తాడు. అవన్నీ బాగున్నప్పుడే శస్త్రచికిత్స చేస్తాడు. కొన్ని వర్గాలు చెబుతున్నట్లుగా నేనేమీ ఆత్రుతతో ఈ నిర్ణయానికి రాలేదు. మోదీ నిర్ణయాలను తొందరపడి తీసుకొంటాడని మీరొక అభిప్రాయానికి వచ్చేయకండి. మీరు మోదీని అధ్యయనం చేయాలి."

"నిర్ణయాన్ని ప్రకటించాక 150 సార్లు నిబంధనల్ని మార్చామని విపక్షం ఎద్దేవా చేస్తోంది. ప్రజల ఇబ్బందుల్ని పరిష్కరించడానికే అలా చేయాల్సి వచ్చింది. కొంతమంది తమ వద్దనున్న నల్లధనాన్ని ఏదో రూపంలో సర్దుబాటు చేసేందుకు ప్రయత్నిస్తుండడంతో వారికంటే ఓ అడుగు ముందే ఉండడానికి మార్పులు చేయాల్సి వచ్చింది."

"నల్లధనాన్ని నిర్మూలించడానికి సిట్ నియామకం సహా అనేక చర్యలు తీసుకుంటున్నాం. బినామీ లావాదేవీలపై చట్టాన్ని కఠినతరం చేశాం. స్థిరాస్తి బిల్లును తెచ్చాం. రూ.2 లక్షలు పైబడిన నగదు లావాదేవీలకు పాన్‌ను తప్పనిసరి చేశాం. మారిషస్, సింగపూర్, అమెరికా వంటి దేశాలతో ఉన్న పన్ను ఒప్పందాలను సవరించాం. ఇవన్నీ రాజకీయ లబ్ధికోసమే అయితే మీరే (కాంగ్రెస్‌వారే) ఈ పని చేసేవారు కదా!"

"నల్లధనాన్ని ఎక్కువగా స్థిరాస్తి రంగంలో దాచిపెడుతున్నారనే వాస్తవాన్ని పరిగణనలో తీసుకునే స్థిరాస్తి బిల్లు ఆమోదించాం. బంగారం అమ్మకాలనూ క్రమబద్ధం చేశాం. రూ.2 లక్షలు పైబడిన ఆభరణాలు కొనేవారు పాన్‌ను తప్పనిసరిగా పేర్కొనాలనే నిబంధన ఎత్తేయాలంటూ అనేక పార్టీలకు చెందిన ఎంపీలు నాకు లేఖలు రాశారు. అయినా మేం వెనక్కి

"గతంలో ఆదాయపు పన్ను శాఖాధికారులు తమంత తాముగా వివరాలు సేకరించి సోదాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు సాంకేతికతను వినియోగించుకుని, సమాచారాన్ని విశ్లేషించి, ఐ.టి. అధికారి ఎక్కడకీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే వివరాలు పొందవచ్చు. అందరూ కలిసివస్తే స్వచ్ఛభారత్ మాదిరిగానే ఆర్థిక వ్యవస్థ కూడా ప్రక్షాళన అవుతుంది."

"స్థిరాస్తులు, బంగారం రూపంలో నల్లధనం ఉందంటున్న మల్లికార్జున్‌ఖర్గే వాదన సరైనదే. దానితో నేను ఏకీభవిస్తాను. అయితే ఈ జ్ఞానోదయం మీకు ఎప్పుడు కలిగింది? రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు అన్నీ కాంగ్రెస్ పాలనలోనే ఉన్నాయి. బినామీ ఆస్తుల చట్టాన్ని 1988లోనే చేసినా, దానిని ఎన్నడూ నోటిఫై చేయలేదు. 26 ఏళ్లపాటు అలాగే ఎందుకు వదిలేశారు? అప్పట్లోనే ఆ చట్టాన్ని నోటిఫై చేసి ఉంటే దేశాన్ని ప్రక్షాళన చేయడానికి, పరిస్థితి మెరుగుపడడానికి ఒక అడుగు ముందుకు పడేది. చట్టాన్నిచేసి, దానిని తొక్కిపెట్టినవారు ఎవరు? దానికి మీరు (కాంగ్రెస్‌వారు) సమాధానం చెప్పాలి."

"మీరు పది మందిని ఉటంకిస్తే, నేను 20 మందిని ఉటంకించగలను. ప్రపంచంలో ఎక్కడా ఇంత పెద్దఎత్తున ఈ నిర్ణయాన్ని అమలు చేయడాన్ని ఆర్థికవేత్తలు ఎవరూ ఎన్నడూ చూడలేదు. ఎందుకంటే ఇంత పెద్ద చర్య తీసుకోవడం ప్రపంచంలో ఇదే తొలిసారి. నిజానికి వారికి ఇదొక అధ్యయన అంశం కాగలదు"


జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. - స్వామి వివేకానంద

“దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందంటే దానికి కాంగ్రెస్సే కారణమని ఖర్గే చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రజాస్వామ్యాన్ని ఒక కుటుంబానికే ధారాదత్తం చేసింది. దేశానికి స్వాతంత్ర్యం ఒక్క కుటుంబం వల్లనే వచ్చిందని వారు అనుకుంటున్నారు. ఏం కవిత్వమండీ...! మా కోసం మీరు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి గొప్ప సాయం చేశారు.”

“మొత్తానికి భూకంపం వచ్చింది. దేశసేవకు-కుంభకోణానికి ముడిపెడితే తల్లికే కాకుండా భూమాతకూ కలత తప్పదు. అందుకే నిన్న ఉత్తరాఖండ్‌లో భూకంపం వచ్చింది.”

“2009 లోక్‌సభ ఎన్నికలకు రూ.1100 కోట్లు ఖర్చయితే 2014లో ఇది రూ.4000 కోట్లకు చేరింది. ఉపాధ్యాయులు సహా దాదాపు కోటిమంది ఉద్యోగుల్ని ఉపయోగించాల్సి వస్తోంది. ఒకపక్క ఉగ్రవాదం, మరోపక్క శత్రుదేశాల కుట్రలు ఉన్నా భద్రత బలగాలను ఏడాది పొడవునా ఎన్నికల విధుల నిమిత్తం మళ్లించాల్సి వస్తోంది.”

“కఠిన నిర్ణయాలతో రూ.49,500 కోట్ల మేర డబ్బును పక్కదారి పట్టకుండా ఆదా చేయడంతో నష్టపోయిన చాలా మంది పెద్దవ్యక్తులు నాకు కొన్ని సమస్యలు సృష్టించవచ్చు. ఆ సమస్యల్ని నేను ఎదుర్కోవాలి. దానికి సిద్ధంగానే ఉన్నా.”

“దేశప్రజలకు నేనొకటి చెప్పదలిచాను. ఎంత పెద్దవారైనా కావచ్చు... కానీ పేదలకు హక్కుపరంగా లభించాల్సినదానిని వారికి ఇవ్వాల్సిందే. పేదల కోసం చేస్తున్న పోరాటంలో నేను వెనక్కి తగ్గను. నా పోరాటాన్ని కొనసాగిస్తుంటాను.”

“మనకు నిధుల కొరతేమీ లేదు. కాకపోతే కొన్ని వర్గాలవారు వాటిని దోచుకోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఇదేమీ కొత్త విషయం కాదు.”

“ఒక పేదతల్లి కడుపున పుట్టిన బిడ్డ ప్రజాబలం కారణంగానే ఈరోజు భారతదేశానికి ప్రధాని కాగలిగాడు”

“నగదు మన జీవనశైలిలో అంతర్భాగంగా మారిందనేది ఎవరూ తోసిపుచ్చలేరు. ఈ అంశంపై సభలో చర్చకు సిద్ధమేనని మేం మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాం. చర్చ జరిగితే అది మోదీకే లబ్ధి కలిగిస్తుందని భావించి దాని బదులు టీవీ ఛానెళ్లతో మాట్లాడడానికే విపక్షాలు మొగ్గ చూపాయి. అందుకే శీతాకాల సమావేశాలు తుడిచిపెట్టుకుపోయాయి.”

“ఇందిరాగాంధీ మంత్రివర్గంలో ఉన్న యశ్వంతరావు చవాన్ నల్లధనాన్ని నిర్మూలించే ప్రతిపాదనను ఆమె ముందు ఉంచారు. ఎన్నికల్లో పోటీ చేయాలని లేదా అని ఆమె ఆయన్ని ప్రశ్నించారు...! మీకు ఎన్నికలంటే భయం ఉండవచ్చు. మాకు ఆ ఆందోళనేమీ లేదు. మేం దేశం కోసం ఆందోళన చెందుతున్నాం. అందుకే నోట్లరద్దు నిర్ణయం తీసుకున్నాం.”

“మీరు గౌరవ మర్యాదలు మీరి వ్యవహరించేటట్లయితే, దాని ప్రతిస్పందనను ఎదుర్కొనే ధైర్యం కూడా ఉండాలి. మేం తగిన రీతిలో బదులివ్వగలం. అదీ రాజ్యాంగ పరిమితులు, గౌరవ మర్యాదలకు లోబడే బదులు ఇస్తాం”

“సాధారణంగా ప్రభుత్వం ఏవైనా నిర్ణయాలు తీసుకున్నప్పుడు ప్రభుత్వాలు ఒకవైపు, ప్రజలు మరోవైపు ఉంటారు. కానీ, పెద్దనోట్ల రద్దు విషయంలో ప్రభుత్వం, ప్రజలు ఒకవైపు ఉన్నారు. మిగతావారు మరోవైపు ఉన్నారు. వారు ప్రజాభీష్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. రెండు పక్షాల మధ్య స్పష్టమైన విభజన ఉంది”

“ఆర్థిక రంగానికి చెందిన మరే వ్యక్తీ 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దాదాపు సగం కాలం దేశ ఆర్థిక వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించి ఉండరు. 30-35 ఏళ్లపాటు ఆర్థిక నిర్ణయాలతో మన్మోహన్‌కు నేరుగా సంబంధముంది. రాజకీయ నాయకులం ఆయన నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. ఎన్నో కుంభకోణాలు జరిగినా ఆయనకు మచ్చ రాలేదు. ఎందుకంటే, స్నానాల గదిలో రెయిన్ కోట్ వేసుకుని స్నానం చేసే విద్య ఆయన ఒక్కరికే తెలుసు”

“దేశానికి డిజిటలీకరణను తీసుకువచ్చింది రాజీవ్‌గాంధీయేనని కాంగ్రెస్‌వాళ్లు ఒకపక్క చెబుతారు. మరోపక్క నగదు రహిత లావాదేవీలు నిర్వర్తించడానికి ప్రజల వద్ద ఫోన్లు లేవనీ అంటారు.”

“నోట్ల రద్దు కారణంగా దేశవ్యాప్తంగా దాదాపు 700 మంది మావోయిస్టులు లొంగిపోయారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులకు నిధుల సమస్య ఏర్పడింది. నకిలీ నోట్ల మార్పిడి వ్యాపారంలో ఉన్న శత్రుదేశం(పాకిస్థాన్) వ్యాపారి ఒకరు ఈ నిర్ణయంతో కుదేలై ఆత్మహత్య చేసుకున్నట్లు వార్తలూ వచ్చాయి.”

“ఉన్నతమైన ప్రధాని పదవిని నిర్వహించిన మన్మోహన్ సభలోనే ‘చట్టబద్ధమైన, వ్యవస్థీకృతమైన దోపిడీ’ అనే మాట వాడారు. ఈ మాట వాడబోయే ముందు ఒకటికి 50 సార్లు కాంగ్రెస్ ఆలోచించి ఉండాల్సింది. ఇటీవల ఒక పుస్తకం విడుదలైంది. ఇది మన్మోహనే రాశారనుకుని, ఆయనో ప్రముఖ ఆర్థికవేత్త అయినందున ఇందులో ఆయన ముద్ర తప్పక ఉంటుందని అనుకున్నా. పుస్తకం రాసింది వేరేవారని, కేవలం ముందుమాట మాత్రమే మన్మోహన్ రాశారని తర్వాత తెలుసుకున్నా. పెద్ద నోట్ల రద్దుపై నాడు సభలో మన్మోహన్ చేసిన ప్రసంగం గురించి కూడా ఈ పుస్తకం విషయంలో మాదిరే అనిపిస్తోంది”

స్ఫూర్తి

# మరుపు రాని మాణిక్యం: గురూ జీ



**1968 మే 17న దీన్‌దయాళ్ "పొలిటికల్ డైరీ" గ్రంథావిష్కరణ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ గురూ జీ చేసిన ఉపన్యాసం. దీన్‌దయాళ్ పరిశోధనా సంస్థ 1978 జనవరి 18న ప్రచురించిన "డెస్టినేషన్" అన్న ప్రచురణ సౌజన్యంతో..**

మన దేశానికి ఒక గొప్ప వ్యక్తి తనను చూడడానికి ఓ పెద్దాయన వస్తే ఆయన ముందు గౌరవప్రదంగా మోకరిల్లారు. అలా ఎందుకు చేశారు అని అడిగితే ఆ పెద్ద మనిషి తనకు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడని చెప్పారు. "ఆయన చెప్పిన చదువు వల్ల, దీవెనల వల్లే ఇవాళ నేను ఈ స్థితికి వచ్చాను" అని ఆ గొప్ప నాయకుడు చెప్పారు. అయితే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా తన శక్తి సామర్థ్యాలు తక్కువేనన్న విషయం ఆ ఉపాధ్యాయుడికి తెలుసు. ఆ గొప్ప నాయకుడు లోతైన జ్ఞానం సంపాదించడానికి తాను కారణం కాదని కూడా ఆయనకు తెలుసు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయతో కూడా నాకున్న అనుబంధం కూడా ఇలాంటిదే.

దీన్‌దయాళ్ జీ విశిష్టత ఏమిటంటే ఆయన ఏం మాట్లాడినా, రాసినా దానిలో సైద్ధాంతిక స్థాయి ఉండేది. ఏ సమస్యకైనా కేవలం సమకాలీన అంశాలకు మాత్రమే కట్టుబడి ఉండే స్వభావం దీన్ దయాళ్ జీది కాదు. ఆయన తన మౌలిక ఆలోచనలకు కట్టుబడ్డ వారు. ఒక సమకాలీనమైన అంశం గురించి మాట్లాడినా, రాసినా వాటి వెనకాల ఉన్న సూత్రాల గురించి విస్మరించే వారు కాదు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ఆయన రచనల్లో ఒక మర్యాద ఉండేది. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో విమర్శించినా అందులో వారి మీద అమర్యాద ఉండేది కాదు. పైగా ఒక అపేక్ష ఉండేది. ఒక వ్యక్తో, ఒక పార్టీనో తప్పుదారి పడితే ఆ వ్యక్తికో, పార్టీకి మాత్రమే కాక చివరకు దేశానికే నష్టం కలుగుతుంది. ఎందుకంటే ఆ వ్యక్తో, పార్టీనో దేశంలో అంతర్భాగం. తాను అనుచితమనుకున్న విషయంపై ఆయన అభిప్రాయం వ్యక్తం చేయాలని దీన్‌దయాళ్ జీ భావించే వారు. తనకు అపకారం చేసిన వారి మీద కూడా ఆయనకు ఆగ్రహం ఉండేది కాదు. ఆయన దుర్యోధనుడిని సుయోధనుడు అని పిలిచే యుధిష్టిరుడి వంటి వారు. ఏందుకంటే 'దుర్' అన్న మాట పలకడం



ఆయనకు ఇష్టం ఉండేది కాదు.

### సమగ్ర దృక్పథం

బ్రిటిశ్ నుంచి మనకు వారసత్వంగా దక్కిన ప్రజాస్వామ్య వ్యవస్థే ఈ రోజుల్లో ఉత్తమ వ్యవస్థ అంటున్నారు. కాని ప్రజాస్వామ్యం మీద దీన్‌దయాళ్ జీకి ఉన్న విశ్వాసం వివేకంతో కూడినది.

ఆయన ప్రజాస్వామ్యం గురించి రాసిన ప్పుడు దాని గుణగణాలను చర్చించడమే కాక ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో కూడా రాశారు. అది తన పార్టీకి అనుకూలమైన దృష్టితోనే కావొచ్చు. అయినా ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలు అందరికీ, అన్ని పార్టీలకూ వర్తించేవేనని తెలియజేశారు. ప్రజాస్వామ్యం గురించి ఆయన అవగాహన అంత సమగ్ర మైంది. దీన్‌దయాల్ జీ ఈ విషయంలో తన సామర్థ్యాన్ని నిరూపించారు. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ గురించి ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలు లోతైనవి, ఆలోచనలు రేకెత్తిం చేవి. దీన్‌దయాళ్ జీ రచనలు చదివిన వారికి సొంతంగా ఆలోచించే దారి కనిపిస్తుంది. ప్రజాస్వామ్యానికి తన వంతు తోడ్పాటు అందించగలుగుతారు. సంఘ్ స్వయం సేవకు

డిగా దీన్‌దయాళ్ జీ చిన్నప్పటి నుంచి ఎదిగిన తీరు నేను గమనించాను. శ్యామా ప్రసాద్ ముఖర్జీ పార్టీ ప్రారంభించినప్పుడు కార్యకర్తలు కావాలం టే మేం దీన్‌దయాళ్ జీని పంపించాం. జన సంఘ్ ఎదిగిన తీరు చూస్తే దీన్‌దయాళ్ ఎలాంటి కార్యకర్తో అర్థం అవుతుంది.

### ప్రతిష్ఠ అనివార్యం

దీన్‌దయాళ్ సామర్థ్యం, గుణగణాలు, మేధా శక్తి నాకు తెలుసు. సంఘ్ ప్రచారక్‌గా ఉన్నప్పుడు ఆయన సామర్థ్యం నాకు తెలుసు. ఆయన మృదుభాషి, ప్రేమాస్పదుడు. మానసికం గానూ, మేధాపరంగానూ సమతూకం కలిగిన వాడు. ఆయన ఏ రంగంలో ఉన్నా ఉన్నత శిఖరాలు అందుకోగలరని నాకు అప్పుడే తెలుసు. ఆయన ఇప్పటికే దేశంలో ఉన్నత స్థానం సంపాదించారు. మరింత ఉన్నత స్థానం సాధించగలిగే వారు. కాని అది జరగక ముందే మనలను వీడి వెళ్లారు. "తనకు ప్రీతిపాత్రమైన వారిని దేవుడు త్వరగా తీసుకెళ్తారు" అంటారు.

దీన్‌దయాళ్ మనలను వీడి వెళ్లడం విషాదం. కాని ఆయన మరణానికి కారణం ఏమిటో తెలియక పోవడం అంతకన్నా విషాదకరం. నిజానికి ఆయన మృతిపై జరిగిన దర్యాప్తు అసలు విషయం కప్పి పుచ్చడానికేనన్నది నా నమ్మకం. ఇది చాలా దురదృష్టకరం. ఒక పార్టీకి ఇలా జరిగితే మరో పార్టీకి అదే జరగదని ఎందుకు అనుకోవాలి? అందువల్ల అసలు ఇలా జరగకుండానే చూసుకోవాలి. ఒక పార్టీకి వ్యతిరేకంగా కాని, ఒక వ్యక్తికి వ్యతిరేకంగా కాని ప్రజాస్వామ్య వ్యవస్థలో అవకాశం ఉండకూడదు. నా బాధల్లా ఏమిటంటే అలా జరిగింది.

### మరిన్ని ఆణిముత్యాలుంటాయి

జరిగిందేదో జరిగింది. వగచి ప్రయోజనం లేదు. ఇది కష్టపడి పని చేయాల్సిన సమయం. ఒక ఆణిముత్యాన్ని కోల్పోయినందువల్ల దిగులు పడిపోనవసరం లేదు. ఆణిముత్యాలలో దీన్‌దయాళ్ ఆఖరి వారేమీ కాదు. తనలాంటి గొప్ప వారు పుడతారని ఆయన భావించారు. అందుకని విశ్వాసంతో ఉండాలి. మన ఆదర్శాలకు, కృషికి కట్టుబడి ఉండాలి. అలాంటప్పుడు దీన్‌దయాళ్ లాంటి కార్యకర్తలు, ఆలోచనాపరులు ఉద్భవిస్తారు. అలాంటి త్యాగమూర్తులు దొరుకుతారు. మన ప్రథమ కర్తవ్యం అలాంటి వారి ఎదుగుదలకు తోడ్పడడమే. ■



ఎక్కువగా పనిచేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు. - జగన్నాథ పండితుడు

సైద్ధాంతిక విషయాలు

# కార్యకర్తృత్వాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలి!

● శివరాం

మనం అసలు అన్యక్షేత్రాలలోకి ఎందుకు వెళుతున్నాం? అక్కడ ముందునుంచీ పనిచేస్తున్నవారు ఆదర్శ రీతిలో వ్యవహరించడం లేదు కనుక. జనాకర్షణ కోసం చెడు మార్గాలను అవలంభిస్తున్నారు కనుక. అందువల్ల మనం ఆ క్షేత్రాలలో మన సంస్కారాలను ప్రవేశపెట్టి అక్కడి పరిస్థితిని పరిష్కరించడానికి వెళుతున్నాం అన్న విషయం మనదృష్టి నుంచి మరుగున పడకూడదు.

త్వరగా సాఫల్యాన్ని సాధించామని చెప్పుకోడానికి మనం కూడా వారితో సమానంగా తప్పు చేస్తే ఇక మనం ఆ క్షేత్రం లోకి వెళ్ళిన ఉపయోగం ఏమిటి? మనం సఫలత పొందినట్లు చూపించుకోవడంలో గాని, సఫలతను పొందడంలో గాని జాప్యం జరిగినా ఫరవాలేదు. అన్య క్షేత్రాలలోకి మనం ఎందుకు వెళ్లామో కార్యకర్తకు సరిగా గుర్తుంటేనే మనకు, మన సిద్ధాంతానికి సమ్మతమైన రీతి, నీతి, పద్ధతులకు అనుగుణంగా ఆ క్షేత్రంలో పనిచేయగలుగుతాడు.

మాననీయ పీతాంబరదాస్‌జీ జనసంఘ్ అధ్యక్షుడు అయినప్పుడు ఆయన పూ.గురూజీని కలుసుకోవడానికి వెళ్ళడం నాకు గుర్తుంది. ఆయన తిరిగి వచ్చాక మీరు పూ.గురూజీని కలుసుకోడానికి ఎందుకు వెళ్ళారని నేను అడిగాను. "నేను అధ్యక్షుడిని అయ్యాను అన్నదానికి సరైన అర్థమేమిటో తెలుసుకుందామని వెళ్ళాను." అన్నారాయన. ఏమైనా అర్థం తెలిసిందా?" అని నేను అడగ్గా "ఆ అర్థమైంది అని, ఒక షేర్ గుర్తు చేశారు.

**"లోకమన్న ప్రీతి నాకు లేదు**
**విపణి యందు నడచి వెళ్ళితినే గాని**
**వస్తువేది కొనెడి వాంఛ లేదు"**

అని దానర్థం. మరి మనం బజారు గుండా ఎందుకు వెళుతున్నట్లు? మన గమ్యానికి వెళ్ళే దారిలో కొంత భాగం ఈ బజారు గుండా వెళుతుంది. అంతే. మనం వెళ్ళవలసింది అదుకే. ఈ దేశాన్ని పరమవైభవ స్థితికి తీసుకువెళ్ళే మహత్కార్యంలో రాజకీయానికి సంబంధించిన భాగం ఎంత ఉందో దానిని తగిన విధంగా పూర్తి చెయ్యడానికే మనం రాజకీయ క్షేత్రంలో ఉన్నాం.



**కార్యకర్త ఏ క్షేత్రానికి, ఎక్కడికి వెళ్ళినా ధ్యేయం పట్ల అంకిత భావం, అహంకార రాహిత్యం, కార్యదీక్ష, నిస్వార్థత మొదలైన విలువల పట్ల ఏర్పడిన మనఃస్థితి ఎల్లవేళలా మనసులో జాగృతమై నిలచి ఉండాలి. ఈ విలువలు అన్నింటినీ 'కార్యకర్త' అన్నమాటలోనే మనం నిక్షేపించినట్లయితే మన కార్యకర్తృత్వాన్ని మనమెప్పుడదూ మర్చిపోకూడదని దృష్టిలో పెట్టుకోవాలి!**

### శాఖా సంస్కారం వీడిపోకూడదు

అన్య క్షేత్రాల లోకి వెళ్ళే కార్యకర్తలకు అత్యవసరమైన విషయం మరొక్కటుంది. వ్యక్తి ఎప్పుడైనా పతనం అయ్యే అవకాశం ఉంది. కాని ప్రతిదినం శాఖకు వచ్చే వ్యక్తి పతనమయ్యే అవకాశం చాలా తక్కువ.

కొన్నాళ్ళ క్రితం నేను ఒక పని మీద గుజరాత్ వెళ్ళాను. అక్కడి రాజకీయ వాతావరణం చాలా విషభరితంగా తయారై ఉంది. సంఘ స్వయం సేవకుల మనసులపై కూడా దాని ప్రభావం హెచ్చుగా అగుపించింది. వాళ్ళు చాలా వ్యథాభరితులై ఉన్నారు. "బాల్యం నుండి స్వయంసేవకులై ఉండి కూడా రాజకీయాల్లోకి వెళ్ళాక కొందరిలో ఈ గడబిడ ఎందుకు పుడుతుంది? సంఘ సంస్కారాలన్నీ ఎటు పోయినట్లు? బాధతో అశాంతితో స్వయం సేవకులు అటువంటి ప్రశ్నలు వేస్తు న్నారు. అప్పుడు నేను "చిన్నప్పటి నుండి స్వయం సేవకుడైనా అన్యక్షేత్రాలలోకి వెళ్ళాక తారుమారు కావచ్చు. ఇది ఎంత పెద్ద కార్యకర్త విషయంలో అయినా సరే. కాని ఒక్కమాట చెప్పండి. రాజకీయాల్లోకి వెళ్ళి పతనమైపోయిన ప్రతి ఒక్క నాయకుడినీ మీ కళ్ళముందున్నట్లు ఊహించుకోండి. నాకు వాళ్ళ పేర్లు కూడా చెప్పవద్దు. కాని వాళ్ళ గురించి ఒక్క విషయం మాత్రం చెప్పండి. అలాంటి కార్యకర్తల్లో తృతీయ వర్గ శిక్షితులు, ఎనిమిది, పది సంవత్సరాలు ప్రచారక్‌గా పని చేసిన వాళ్ళు నేడు కూడా నిక్కరు ధరించి రోజూ సంఘానికి వస్తున్నారా? అని అడిగాను.

స్వయంసేవకులు ఆలోచించడం మొదలు పెట్టారు? ఒకరు "ఫలానా నాయకుడు గత పది సంవత్సరాలుగా శాఖకు రాలేదు." అన్నారు. మరొక స్వయంసేవకుడు 'ఫలానా కార్యకర్త ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలుగా శాఖకు రావడం లేదు. అన్నాడు. లెక్క మొదలైంది. ఇంతలో ఒక స్వయంసేవకుడు లేచి, "కాదు ఠేంగ్డేజీ! ఇదంతా నిజమే కాని, నేను ఒక సవరణ చేద్దామనుకొంటున్నాను. ఎన్నికలు వస్తే మాత్రం ఎన్నికల్లో మొదటి పదిహేను రోజులు అందరూ నిక్కర్లు ధరించి శాఖకు వస్తారు." అన్నాడు.

పాత్రను ప్రతిరోజూ శుభ్రం చేయడం అవసరమైనట్లే, ప్రతిదినమూ శాఖకు వస్తేనే సంస్కారాలు నిలచి ఉండడం సంభవం. ఎనిమిది పది సంవత్సరాలు పాత్రను శుభ్రం చేయకుండా వదిలేసి, ఆ తరువాత సంస్కారాలు ఏమైపోయాయి? అంటే జవాబు ఏముంటుంది?

కనుక కార్యకర్త ఏ క్షేత్రానికి, ఎక్కడికి వెళ్ళినా ధ్యేయం పట్ల అంకిత భావం, అహంకార రాహిత్యం, కార్యదీక్ష, నిస్వార్థత మొదలైన విలువల పట్ల ఏర్పడిన మనఃస్థితి ఎల్లవేళలా మనసులో జాగృతమై నిలచి ఉండాలి. ఈ విలువలు అన్నింటినీ 'కార్యకర్త' అన్నమాటలోనే మనం నిక్షేపించినట్లయితే మన కార్యకర్తృత్వాన్ని మనమెప్పుడదూ మర్చిపోకూడదని దృష్టిలో పెట్టుకోవాలి!

**ఆధారం కార్యకర్త, దత్తోపంత్‌ఠేంగ్డే**

సంస్మరణ

# రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం

హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఫిబ్రవరి 15న జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ సహా ఇతర నేతలు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మన్ మాట్లాడుతూ... సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదివాసులలో మార్పు తీసుకురావడానికి విశేష కృషి చేశారని కొనియాడారు. మద్యపానం, ధూమపానం లాంటి అనేక దురలవాట్లను గిరిజనుల దరి చేరకుండా మార్పు తీసుకువచ్చారని తెలిపారు. హైందవ ధర్మాన్ని వివరించి, వారు మతం మారకుండా చేశారన్నారు. హైందవ ధర్మం కోసం నిమ్న వర్గాలు ఎనలేని కృషి చేశారన్న లక్ష్మన్ సేవాలాల్ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని కోరారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వాలు, ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వారిని ఓటుబ్యాంకుగానే చూసాయని.. అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా మారుస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ఇప్పటి వరకు ఒక్క తండాను కూడా గ్రామ పంచాయితీగా మార్చలేదని మండిపడ్డారు.

నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. జనధన్ యోజన, ముద్రాబ్యాంకు ద్వారా రుణాలు, నిరుద్యోగ యువతకు స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా లాంటి అనేక పథకాలు పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం నిర్దేశించినవేనని తెలిపారు. ఆ కోవలోనే ఈ బడ్జెట్‌లో ఎస్టీల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం రూ. 25 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు.

బంజారాల ఆరాధ్య దైవంగా విలసిల్లుతోన్న సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని



డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల సంక్షేమాన్ని విస్మరించడాన్ని నిరసిస్తూ, వారి హక్కులకోసం ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపిపెద్ద ఎత్తున పోరాటాన్ని చేపడుతుందని డా॥ లక్ష్మన్ అన్నారు. రాజ్యాధికార సాధనతోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని, ఇందుకోసం అందరూ కృషి చేయాలని లక్ష్మన్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నానావత్ బిక్కునాథ్ నాయక్, బిజెపి శాసనసభాపక్ష ఉపనాయకుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, జి.ప్రేమేంధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు, అఖిల భారత బంజారా సేవాసమితి అధ్యక్షుడు కిషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



ఫిబ్రవరి 15న హైదరాబాద్ గోల్నాకలో సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# రవిదాస్ కృషి నిరుపమానం

భారతీయ అధ్యాత్మకవేత్తలో అగ్రగణ్యుడు, సమసమాజ స్థాపన కోసం పాటుపడిన కృషీవలుడు సంత్ రవిదాస్ 640వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఫిబ్రవరి 10న హైదరాబాద్ జియాగూడ ఎంసీహెచ్ గ్రౌండ్స్‌లో బిజెపి తెలంగాణ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, శాసనమండలి పక్షనేత, బిజెపి హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, మాజీ మంత్రి కె.పుష్పలీల తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా॥ కె.లక్ష్మన్ సహా బిజెపి నేతలు రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా లక్ష్మన్ మాట్లాడుతూ... సంత్ రవిదాస్ కులరహిత సమాజం కోసం నిర్విరామంగా కృషి చేశారన్నారు. ఆయన జీవిత చరిత్ర అందరికీ ఆదర్శప్రాయమని చెప్పారు. మోదీ ప్రభుత్వం నిరుపేదల కోసమే పాటుపడుతుందని స్పష్టం చేశారు. గరీబ్ కల్యాణ్ యోజన, పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే ఉజ్వల యోజన సహా ఎన్నో పథకాలు పేదలకు సంతోషాన్ని పంచాయని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ కులాలకు చెందిన ఉత్తర భారతీయులు అన్ని జిల్లాల్లో స్థిర పడ్డారని, వీరికి ఎస్సీ సర్టిఫికేట్లు ఇవ్వకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం వేధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎస్సీలు అన్యాయానికి గురవుతున్నారని వాపోయారు. వీరికి ఎస్సీ సర్టిఫికేట్లు అందేవరకు బిజెపి తెలంగాణ పోరాడుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం పేద దళితులకు మూడేసి ఎకరాల చొప్పున భూమి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ దానిని ఇంతవరకు నెరవేర్చలేదని విమర్శించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులనూ దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. దళిత విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్పులే వారి చదువుకు సహకారం అందిస్తున్నాయని తెలిపారు.




రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి మాట్లాడుతూ... సంత్ రవిదాస్‌కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదని చెప్పారు. అన్ని వర్గాలవారూ రవిదాస్ జీవిత చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రవిదాస్ జయంతి వేడుకలను వాడవాడలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. రవిదాస్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని మాజీ మంత్రి పుష్పలీల కోరారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉంటోన్న వీర్ శివ్ కక్కయ్య సమాజ ప్రతినిధులు తమకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని కోరుతూ బిజెపి నేతలకు వినతి పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కుమార్, శేరి నర్సింగ్ రావు, జాజుల గౌరీ, అధికార ప్రతినిధి ప్రకాశ్ రెడ్డి, దేవర కరుణాకర్, పందిళ్ల ప్రసాద్, శివకుమార్ యాదవ్, ఎ.మునేందర్, కాంతిలాల్, రాజేందర్ డెగాన్, సతీష్ బిడ్ల, మనోహర్ ప్రసాద్, అన్నూ యాదవ్, దర్పల్లి నర్సింహులు, రమేష్ చౌగ్లే, బాల్‌రాజ్ కౌలే తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



ఫిబ్రవరి 14న మహబూబ్‌నగర్ జిల్లా బిజెపి కార్యాలయంలో సంత్ రవిదాస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి తదితరులు పాల్గొని రవిదాస్‌కు నివాళులు అర్పించారు.

మనమాట

# కృష్ణవేణి తీరాన మహిళల ఉత్సవం

విజయవాడలో ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు మూడురోజుల పాటు మహిళా పార్లమెంటు ఉత్సవంలా సాగాయి. వివిధ రంగాల్లో శిఖరాగ్రం చేరిన దేశ విదేశాలకు చెందిన ఎందరో మహిళామణులతో పాటు.. అధ్యాత్మికవేత్తలు, కేంద్రమంత్రులు, మహిళా పార్లమెంటేరియన్లు ఈ పార్లమెంట్‌లో పాల్గొని సందేశమిచ్చారు. మహిళ అభ్యున్నతి, సమస్యలే ఎజెండాగా ఈ సమావేశాలు సాగాయి. ఈ పార్లమెంటుకు పెద్దఎత్తున మహిళలు హాజరై స్ఫూర్తి పొందారు.

### రిజర్వేషన్లు ధర్మం కాదు

మహిళా పార్లమెంటు ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రసంగిస్తూ... "మహిళా రిజర్వేషన్లు మన హక్కు. పోరాటం చేస్తే ఇవ్వడం కాదు. మనకు గౌరవంతో వాటిని ఇవ్వాలి. ఎన్ని అవాంతరాలు ఎదురైనా స్త్రీ పోరాడుతూనే తన హక్కులు సాధించుకోవాలి," అని పిలుపునిచ్చారు. "చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఏదో ధర్మం చేస్తున్నట్లుగా ఇవ్వకూడదు. మహిళలకు గౌరవంతో ఆ రిజర్వేషన్లు ఇవ్వాలి. విధాన రూపకల్పన, పాలన, న్యాయ వ్యవస్థ తదితర రంగాల్లో మహిళలు ఎంత ఎక్కువగా భాగస్వాములైతే పరిపాలన మరింత మెరుగుపడుతుంది," అని అన్నారు. మహిళలు సొంత మార్గాన్ని అన్వేషించుకుని అవకాశాలు సృష్టించుకోవాలని సూచించారు. మహిళలు పోరాడాల్సింది పురుషులతో కాదని, పోరాటమల్లా హక్కుల కోసమేనని స్పష్టం చేశారు. పంచాయతీల్లో మహిళా సర్పంచులున్న ప్రాంతాల్లో స్వచ్ఛత పరిశుభ్రత ఎంతో మెరుగ్గా ఉందని కితాబునిచ్చారు. మహిళా సాధికారతకు ఎవరు ఏ రూపంలో సాయం చేసినా దేశాభివృద్ధికి పాటుపడినట్లేనని వివరించారు. ఇటీవల కాలంలో విధాన నిర్ణయాల్లో, అభివృద్ధి పథంలో, కార్యక్రమాల నిర్వహణలో మహిళా పార్లమెంటు సభ్యులను భాగస్వామ్యులను చేయడానికి భారత పార్లమెంటు పలు కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. జైపూర్‌లో బ్రిక్స్ మహిళా పార్లమెంటు సభ్యుల ఫోరమ్‌ను మొట్టమొదటసారి నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. అంతకుముందు రెండు రోజుల పాటు జాతీయ మహిళా ప్రజాప్రతినిధుల సమ్మేళనం నిర్వహించారని, దీనికి దేశంలోని 350 మంది ప్రజా ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో, అభివృద్ధివైపు వేగంగా పరుగులు తీస్తున్న ప్రపంచంలో దేశాలు పరస్పరం ఆధారపడుతున్నాయని, మహిళలు తమలోని నైపుణ్యాలతో అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, మహిళా సాధికారిత దృక్పథం నుంచి "మహిళ ద్వారానే అభివృద్ధి, సాధికార సాధన" అన్న దృక్పథం వైపు కదలుదామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సమష్టిగా కలిసి మహిళా బిల్లును ఆమోదించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



**అవకాశాలు లభిస్తే మహిళలు అత్యున్నత స్థానానికి వెళ్లడాన్ని ఎవరూ ఆపలేరని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ వ్యాఖ్యానించారు. కాని ఆ అవకాశాలను ఎవరో ఇవ్వడం కాదని, సొంతంగా సృష్టించుకునే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. బాలికలను ధైర్యవంతులుగా తీర్చిదిద్దేలా వ్యవస్థలోని అన్ని భాగాలు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా పార్లమెంటును వార్షిక ఈవెంట్‌గా మార్చాలని సూచించారు.**

### మెజారిటీ రాగానే మహిళా రిజర్వేషన్ల బిల్లు

రాజ్యసభలో మెజారిటీ రాగానే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును పాస్ చేస్తామని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. పొగరహిత వంటింటి కోసం దేశవ్యాప్తంగా ఐదు కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా మహిళలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఇందులో 1.40 కోట్ల కనెక్షన్లు ఇప్పటికే జారీ చేసినట్టు తెలిపారు. ఈ ఏడాది పద్నాలుగున్నర లక్షల పక్కా ఇళ్లు పూర్తిగా మహిళలకే మంజూరు చేస్తున్నామన్నారు. "జీవితంలో, ఆఖరు క్షణంలో చూసుకునేది స్త్రీనే. మహిళ లేకుండా మగవాడు లేడు. మహిళల వల్లే కుటుంబ వ్యవస్థ నిలుస్తోంది. ఒలింపిక్స్‌లో మహిళలే తమ ప్రతిభతో దేశం పరువు నిలిపారు. మహిళలు గుర్తింపునకు నోచుకోని హీరోలు," అని ప్రశంసల వర్షం కురిపించారు.

### అవకాశాలు సృష్టించుకోవాలి

అవకాశాలు లభిస్తే మహిళలు అత్యున్నత స్థానానికి వెళ్లడాన్ని ఎవరూ ఆపలేరని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ వ్యాఖ్యానించారు. కాని ఆ అవకాశాలను ఎవరో ఇవ్వడం కాదని, సొంతంగా సృష్టించుకునే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. బాలికలను ధైర్యవంతులుగా తీర్చిదిద్దేలా వ్యవస్థలోని అన్ని భాగాలు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళా పార్లమెంటును వార్షిక ఈవెంట్‌గా మార్చాలని సూచించారు.

–జనసందేశ్ ప్రతినిధి



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ

# యూపీలో బిజెపికి మూడింట రెండువంతుల మెజారిటీ: అమిత్ షా

ఉత్తరప్రదేశ్ ఎన్నికల కోసం లోక్ కళ్యాణ్ సంకల్ప్ పత్రం పేరుతో బిజెపి అధ్యక్షుడు అమిత్ షా జనవరి 28న ఎన్నికల ప్రణాళిక విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు, కేంద్ర మంత్రి కల్‌రాజ్ మిశ్రా, బిజెపి యూ.పి. అధ్యక్షుడు కేశవ్ ప్రసాద్ మౌర్య, యూపీ రాష్ట్ర ప్రభారి ఓం ప్రకాశ్ మాథుర్, యోగీ ఆదిత్యనాథ్ తదితరులు హాజరయ్యారు. ఎస్పీ, బీఎస్పీ ఉత్తర ప్రదేశ్‌ను పరిపాలించినా అభివృద్ధి జరగలేదని అమిత్ షా ఈ సందర్భంగా అన్నారు. ఈ ఎన్నికలలో బిజెపి మూడింట రెండువంతుల మెజారిటీ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎస్పీ, బీఎస్పీ 15 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకుతిన్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో మార్పు తీసుకురావడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం యూ.పి.కి లక్ష కోట్ల రూపాయలు మంజూరు చేసినా జరిగిన అభివృద్ధి ఏమీ కనిపించడం లేదని షా అన్నారు. శాంతి భద్రతలు హీన స్థితిలో ఉన్నాయని చెప్పారు. అధికార పార్టీ గూండాలు భూములను ఆక్రమించారని దీనికి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ సమాధానం చెప్పాలని షా డిమాండు చేశారు. బిజెపి అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందని, 12వ తరగతి దాకా ఉచిత విద్య, 24 గంటలు విద్యుత్ సరఫరా అందజేస్తుందని షా హామీ ఇచ్చారు.

బిజెపి అధికారంలోకి వస్తే రామ జన్మ భూమి వివాదానికి రాజ్యాంగం ప్రకారం పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేస్తామన్నారు. ఎన్నికల ప్రణాళికలో 9 ముఖ్య భాగాలుగా విడదీశారు. శాంతిభద్రతలు, అభివృద్ధి గురించి ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. "గూండా ముక్త్ ఉత్తర ప్రదేశ్ – అవినీతి రహిత ఉత్తర ప్రదేశ్" అన్న నినాదంతో సమాజ్ వాది ప్రభుత్వంలో పెరిగిపోయిన అవినీతి, శాంతిభద్రతల పరిస్థితిని ప్రస్తావించారు. మెరుగైన విద్య, బాలికలకు వర్తించే పథకాలు, ఆరోగ్యం, ఉపాధి కల్పన వంటి హామీలు ఈ ఎన్నికల ప్రణాళికలో ఉన్నాయి.

**ప్రణాళికలో ముఖ్యాంశాలు**

- యూపీలో పోలీసు బలగాలను లక్షకు పెంచి మత కలహాలు నివారిస్తాం. మత కలహాలను ఎదుర్కోవడానికి ప్రత్యేక పోలీసు దళం నియామకం.
- మహిళల మీద దాడుల నివారణకు రోమియోల వ్యతిరేక ప్రత్యేక పోలీసు దళం.
- గ్రేడ్ మూడు, నాలుగు స్థాయి ఉద్యోగాలకు ఇంటర్వ్యూ ఉండదు.
- సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ పేర కళాశాల విద్యార్థులకు ఉచిత లాప్ టాప్‌లు, నెలకు ఒక జి.బి. ఇంటర్నెట్ సౌకర్యం.
- వైఫై సదుపాయంతో రాష్ట్రంలో పది అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు.
- మదన్ మోహన్ మాలవ్యా సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- పేదలు ఇళ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయల సహాయం కోసం గరీబ్ కళ్యాణ్ కార్డుల పంపిణీ.
- ఉజ్వల యోజన కింద 100 శాతం విద్యుదీకరణ.
- ప్రతి ఇంటికీ గ్యాస్, మరుగుదొడ్డి, బ్యాంక్ సదుపాయం.
- పవన్ హన్స్ హెలీకాప్టర్ల ద్వారా అన్ని ప్రధాన నగరాలలో మెట్రో సర్వీసులు, హెలీకాప్టర్ సేవలు.
- రాష్ట్రంలో ఆరు ఐ.టి. పార్కులు.
- మహిళల అభివృద్ధి భద్రత కోసం కృషి.

మూడు సార్లు తలాక్ చెప్పి విడాకులు తీసుకునే అంశంపై సుప్రీం కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నామని, తీర్పు ఎలా ఉన్నా ముస్లిం మహిళల సంక్షేమం కోసం బిజెపి కృషి చేస్తుందని అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో ఆరు ఎయిమ్స్ తరహా ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామని అమిత్ షా చెప్పారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# విద్య, ఉపాధి, అవినీతి రహిత పాలన: అరుణ్ జైట్లీ

ఫిబ్రవరి 5న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఉత్తరాఖండ్‌లో ఎన్నికల ప్రణాళిక విడుదల చేశారు. ఉత్తరా ఖండ్‌లో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కన్నా అంతఃకలహాలే ఎక్కువ అని జైట్లీ వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగం, స్వచ్ఛమైన పరిపాలన అన్న అంశాలపై బిజెపి దృష్టి కేంద్రీకరిస్తుందని ఆయన తెలియజేశారు. ఉత్తరాఖండ్‌లో హరీశ్ రావత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సుస్థిరత అనే రెండు ప్రధానాంశాలలో విఫలమైందని జైట్లీ విమర్శించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పాటు చేసిందే అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కనక ఈ రాష్ట్రంతో బిజెపికి ప్రత్యేక అనుబంధం ఉందని జైట్లీ అన్నారు. ఉత్తరాఖండ్‌ను పర్యాటకానికి, విద్యకు కేంద్రంగా మార్చాలని జైట్లీ పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో ఆఖరి మనిషికి కూడా పరిపాలన ఫలితాలు అందాలని స్పష్టం చేశారు.

**ప్రణాళికలో ప్రధానాంశాలు:**

- విద్యార్థులకు, ముఖ్యంగా పేద బాలికలకు పీజీ దాకా ఉచిత విద్య, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఉచిత వైఫై సదుపాయం.
- కాంట్రాక్టు ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ.
- జిల్లాల్లో బాలికల కోసం బోర్డింగ్ పాఠశాలలు.

ఇక విద్యా రంగంలో వ్యాపార ధోరణి నివారిస్తామని, ఈ రంగంలో అవినీతికి తావు లేకుండా చూస్తామని ఈ ప్రణాళికలో బిజెపి హామీ ఇచ్చింది. రాష్ట్రంలో సంస్కృతం, జ్యోతిషం, వైద్య విద్యకు ప్రాధాన్యం ఇస్తామని వాగ్దానం చేసింది. టెలిమెడిసిన్, ఎయిర్ అంబులెన్సులు, ఇ–టెండర్ల విధానం సమకూరుస్తామని స్పష్టం చేసింది. బిజెపి అధికారంలోకి వస్తే 24 గంటలు విద్యుత్ సరఫరా అందజేస్తామని, అవినీతి వ్యతిరేక విభాగాలు ఏర్పాటు చేస్తామని, యువకులకు ఉపకరించే విధానాలు రూపొందిస్తామని బిజెపి భరోసా ఇచ్చింది. ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలల్లో సదుపాయాలు మెరుగుపరుస్తామని, కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలో పర్యాటకానికి అవకాశం ఉన్నందువల్ల వైద్య పర్యాటకాన్ని పెంపొందిస్తామని బిజెపి హామీ ఇచ్చింది. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని, దీని కోసం రైతులకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తామని, నదీ ప్రవాహానికి భంగం కలగకుండా జల విద్యుత్ పథకాలు చేపడతామని ఈ ప్రణాళికలో హామీ ఇచ్చారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# ముంపు బాధితులకు అండగా ఉంటాం!

బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి ఫిబ్రవరి 14న నిర్మల్ జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని ప్రాణహిత-చెవెళ్ల పథకం ప్యాకేజీ 27 కింద నిర్మిస్తున్న హైలెవల్ కాల్వ పనులను, మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో గోదావరి నదిపై నిర్మిస్తున్న సదర్మాట్ ఆనకట్ట పనులను, ముంపునకు గురైన భూములను పరిశీలించారు. దిలావర్‌పూర్ గ్రామ సమీపంలో హైలెవల్ కాల్వ పనుల్లో భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడారు. బాధిత రైతులుకు కిషన్‌రెడ్డికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమను ఆదుకోవాలని విన్నవించుకున్నారు. నష్టపరిహారం చెల్లించకుండా బలవంతంగా భూములు స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని కిషన్‌రెడ్డి టీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మూడేళ్లలో ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో సదర్మాట్ ఆనకట్ట నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో నిర్వహించిన సభలో మాట్లాడారు. "అందరూ చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. భూములు స్వాధీనం చేసుకునే ముందు పరిహారంగా డబ్బులు చెల్లించాలి. కానీ దిలావర్‌పూర్ మండలంలో నిర్మిస్తున్న హైలెవల్ కాల్వ పనులకు, సదర్మాట్ ఆనకట్ట నిర్మాణం కోసం అవసరమైన భూములకు పరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకుని పనులు చేయడం సరైంది కాదు," అని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆ భూముల్లో రబీ పంటలు సాగు చేస్తున్నా పట్టించుకోకుండా పనులు చేపట్టడం చూస్తుంటే రైతులపై ఎంత దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారో అర్థమవుతుందని పేర్కొన్నారు. "సాగు చేస్తున్న పంటలకు కూడా పరిహారం ఇవ్వకుంటే ఆ రైతులు ఎలా బతుకుతారు.. వారి కుటుంబాల జీవనం ఏం కావాలి.." అని టీఆర్ఎస్‌పై మండిపడ్డారు. పనులు చేపడ్తున్న కాంట్రాక్టర్ల స్వలాభం కోసం పంటలు దెబ్బతీయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. హైలెవల్ కాల్వ, సదర్మాట్ ఆనకట్ట నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెలలో జరిగే శాసనసభ సమావేశాల్లో ప్రస్తావిస్తానన్నారు. "ధైర్యంగా ఉండండి.. మీకు బాసటగా మేమున్నాం.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు," అని కిషన్‌రెడ్డి ముంపు బాధిత రైతులకు భరోసా కల్పించారు.



ఈ పర్యటనలో భాగంగా బాసరలోని ట్రిపుల్ ఐటీని సందర్శించారు. ట్రిపుల్ ఐటీ బోధన, బోధనేతర సిబ్బందితో సంభాషించారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని అక్కడి కాంట్రాక్టు ఉద్యోగులు కిషన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. బాసర జ్ఞాన సరస్వతీ దేవిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, పూజారులు కిషన్‌రెడ్డికి సాదర స్వాగతం పలికారు.

బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, గోదావరి, కృష్ణా జలాల పరిరక్షణ కమిటీ బిజెపి రాష్ట్ర కన్వీనర్ రావుల రాంనాథ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఒడిసెల శ్రీనివాస్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు, నియోజకవర్గ బాధ్యుడు రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



ఫిబ్రవరి 11న పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ బలిదాన దినం సందర్భంగా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో సమర్పణ దివస్ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు, ఉపాధ్యక్షుడు కే.పి.రాజు, బిజేవైయం జిల్లా కార్యదర్శి గణేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కర్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మహిపాల్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య, కిష్టరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కులం ఏదైనా మంచి పనులు చేసిన వారే ప్రసిద్ధులు, కీర్తిమంతులవుతారు. - ఠాగూర్




# రోహిత్ దళితుడు కాదు

## గుంటూరు కలెక్టర్ నిర్ధారణ

• ప్రవీణ్

హైదరాబాద్ యూనివర్సిటీలో గత సంవత్సరం జనవరిలో ఆత్మహత్యకు పాల్పడిన పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల ఉదంతంపై బిజెపి, ఎబివిపిలను దళిత వ్యతిరేకులుగా చిత్రీకరించడానికి, వారి నాయకులపై హత్యా నేరాలు మోపడానికి కాంగ్రెస్, వామపక్షాలు చేసిన దుష్ప్రచారం బండారం నెమ్మదిగా బయటపడుతున్నది. రోహిత్ దళితుడు కాదని చేస్తూ వస్తున్న వాదనలకు ఇప్పుడు బలం చేకూరింది. స్వయంగా గుంటూరు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై నిర్ధారణ ఇవ్వడంతో కుట్రపూరిత ధోరణులు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

ఈ మొత్తం దుష్ప్రచారంలో కీలక పాత్ర వహిస్తూ వచ్చిన సిపిఎం విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక ధోరణులను దళిత విద్యార్థులే ఖండిస్తున్నారు. రోహిత్ వేముల మార్క్సిజమ్‌ను విడనాడటానికి దారితీసిన పరిస్థితుల గురించి తాము ఒక వ్యాసం రాసినందుకు తమపై దాడులకు దిగినట్లు దళిత విద్యార్థులు ఆరోపించారు.

వేముల రోహిత్ ఎస్సీ కాదని, బీసీ అని తమ దర్యాప్తులో వెల్లడైనదని గుంటూరు జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండే ప్రకటించారు. ఈ విషయమై రోహిత్ కుటుంబ సభ్యులకు నోటీసు పంపుతూ తాము ఎస్సీ అయితే రెండు వారాల్లోగా ఆధారాలు చూపాలని కోరారు. అటువైపు నుంచి స్పందన లేకపోవడంతో ఎస్సీ అని తప్పుడు సర్టిఫికేటులను పొందినట్టు నిర్ధారించారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి పరిశీలనా కమిటీ విచారణలో రోహిత్ బీసీ–ఎ(వడ్డెర)గా నిర్ధారణ అయ్యిందని, ఒకవేళ షెడ్యూలు కులానికి చెందిన వ్యక్తిగా పేర్కొనేందుకు తగిన ఆధారాలు ఉంటే 15 రోజుల్లోగా నిరూపించుకోవాలని, లేదంటే ఇప్పటివరకూ జారీ చేసిన తొమ్మిది కుల ధృవీకరణ పత్రాలను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని రోహిత్ తల్లి రాధిక, సోదరి నీలిమ, సోదరుడు రాజా చైతన్యలకు కలెక్టర్ నోటీసులు జారీ చేశారు.

గత సంవత్సరమే, ఈ సంఘటనపై కేంద్ర మానవవనరుల మంత్రిత్వ శాఖ నియమించిన ఏక సభ్య న్యాయవిచారణ సంఘం సభ్యుడు జస్టిస్ ఏ.కె.రూపాన్ వాల్ ఇచ్చిన నివేదికలో సైతం అతను ఎస్సీ కాదని, ఓబీసీ కులస్థుడు అని నిర్ధారించడం తెలిసిందే.

ఈ మొత్తం దుష్ప్రచారంలో కీలక పాత్ర వహిస్తూ వచ్చిన సిపిఎం విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక ధోరణులను దళిత విద్యార్థులే ఖండిస్తున్నారు. రోహిత్ వేముల మార్క్సిజమ్‌ను విడనాడటానికి దారితీసిన పరిస్థితుల గురించి తాము ఒక వ్యాసం రాసినందుకు తమపై దాడులకు దిగిన్నట్లు దళిత విద్యార్థులు ఆరోపించారు.

ఇలా ఉండగా, హైదరాబాద్ యూనివర్సిటీ ఆవరణలో తమపై ఎస్ఎఫ్ఐ వారు దాడికి పాల్పడినట్లు ఇద్దరు దళిత, ముగ్గురు ఓబిసి విద్యార్థులు ఆరోపించారు. ఎం.ఏ చదువుతున్న కార్తీక్ ముల్కల, ఎం.ఫిల్ విద్యార్థి కె.జస్వంత్ సిమోనాలతో వాగ్వివాదం పెట్టుకొని, ఈ దాడికి పాల్పడినట్టు పేర్కొన్నారు. రోహిత్ వేముల మార్క్సిజంను ఎందుకు వదిలిపెట్టారో వివరిస్తూ జస్వంత్ ఇంతకు ముందు ఒక వ్యాసం రాయడమే ఈ దాడికి కారణం అని స్పష్టం చేశారు. దాంతో అతను ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందవలసి వచ్చింది.

వేముల రోహిత్‌కు సన్నిహిత మిత్రుడైన ముల్కలా కథనం ప్రకారం ముందుగా ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఎం.ఫిల్ విద్యార్థి చందన్ కుమార్ మిశ్రాను అగ్గిపెట్ట కోసం అడిగారు. తనవద్ద అగ్గిపెట్టె లేదని అనడంతో, ఎక్కడినుంచైనా తీసుకురమ్మని పురమాయించారు. అందుకు ఆయన తిరస్కరించడంతో వారి రాజకీయ అభిప్రాయాలపై వాగ్వాదం పెట్టుకొని, చుట్టుముట్టి కొట్టడం ప్రారంభించారు.

ఎటువంటి రెచ్చగొట్టే పరిస్థితులు లేకపోయినా కేవలం కుల విద్వేషంతోనే తమపై దాడి చేశారని, తాము దళిత, ఓబీసీ వర్గాలకు చెందినవారం కావడంతో ఈ దాడి జరిపారని ముల్కలా ఆరోపించారు. తమపై దాడిచేసిన వారు అగ్రవర్ణాలకు చెందిన వారని చెప్పారు. గతంలో కులం ఆధారంగా తమపై ఏబివిపి గాని, ఎన్ఎస్‌యుఐ గాని ఎప్పుడూ ఈ విధంగా దాడులకు పాల్పడలేదని స్పష్టం చేశారు.

తమ రాజకీయ విధానాలను విమర్శిస్తూ, సొంత రాజకీయ అభిప్రాయాలను ఏర్పర్చుకున్న బలహీన కులాలకు చెందిన విద్యార్థులపై ఎస్ఎఫ్ఐ ఈ విధంగా దాడులకు పాల్పడటం పరిపాటి అని విమర్శించారు. తమకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకపోయినా, అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులం కాకపోయినా ఈ విధంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ, ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ■



ఫిబ్రవరి 14న బిజెపి ప్రతినిధి బృందం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించింది. అక్కడి రైతుల కష్టసుఖాలను తెలుసుకుంది. ఈ బృందంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఉదయ్ ప్రతాప్, కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గెంటేల విద్యాసాగర్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

# కార్మిక బంధువు మన దత్తన్న

కార్మిక సంక్షేమానికి శ్రమిస్తోన్న కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి బండారు దత్తాత్రేయకు కార్మికలోకం నీరాజనం పలుకుతోంది. "పేమెంట్ ఆఫ్ వేజస్ (అమెండ్‌మెంట్) బిల్ 2016", "మినిమం వేజస్ యాక్ట్ 1948 (అమెండ్‌మెంట్) బిల్" పార్లమెంట్‌లో ఆమోదం పొందటానికి విశేషంగా కృషి చేసిన దత్తాత్రేయను బిజెపి మజ్దూర్ సెల్, బిఎంఎస్, వివిధ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 10న హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సన్మానించాయి.



ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ... ఈ బిల్లులు పార్లమెంట్‌లో పాస్ కావడం కార్మికుల విజయంగా అభివర్ణించారు. ఈ బిల్లుల విషయంలో పార్లమెంట్‌లో అన్ని పక్షాలు నరేంద్ర మోదీకి మద్దతు పలికాయని తెలిపారు. కార్మిక శ్రేయస్సు పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. కార్మిక శాఖామంత్రిగా 'రెక్కాడితేగానీ డొక్కాడని' వారికి సేవచేసే అవకాశం కలిగినందుకు ఎంతో అదృష్టవంతుడినని తెలిపారు. అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరిపి ఈ బిల్లుల విషయంలో వారిని ఒప్పించామని తెలిపారు. మోదీ ప్రభుత్వంలో కార్మికులకు ఉద్యోగ, వేతన, సామాజిక భద్రత విషయంలో న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఈ చట్టాలను చేయలేకపోయిందని విమర్శించారు. దేశంలో ఉన్న కార్మికులందరూ మోదీ పట్ల కృతజ్ఞతా భావంతో, ఆనందంగా ఉన్నారన్నారు.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ తెలంగాణ రాష్ట్రానికి ఎయిమ్స్‌తో పాటు రూ. 1000 కోట్లు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. తాము పోరాడితేనే తెలంగాణకు ఎయిమ్స్ వచ్చిందని టిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం సరైనది కాదని తెలిపారు. ఎయిమ్స్‌ను కేంద్రం మనఃస్ఫూర్తిగా ఇచ్చిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాలు సేకరించి ఇచ్చినట్లయితే ఎయిమ్స్ త్వరితగతిన నిర్మాణమవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందుస్తుందని, ఈ సంవత్సరంలో ఇప్పటికే రూ. 6,400 కోట్లను విడుదల చేసిందని తెలిపారు. పెద్ద నోట్ల రద్దుపై కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శలను కొట్టిపారేశారు. నోట్ల రద్దు పేద ప్రజలకు వరమని, అవినీతిపరులకే భయానకమని వర్ణించారు. సామాన్య ప్రజలు తాత్కాలికంగా కొంత ఇబ్బంది పడినా దేశ శ్రేయస్సు దృష్ట్యా నరేంద్ర మోదీకి మద్దతు పలికారన్నారు. తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధిచెప్పారని తెలిపారు.

కార్మిక శ్రేయస్సు దృష్ట్యా అనేక పథకాలు, కార్యక్రమాలను తీసుకొస్తున్న దత్తాత్రేయపై నాయకులు ప్రశంసలు కురిపించారు. దత్తాత్రేయను కార్మిక బంధువుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మజ్దూర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ వి. చంద్రశేఖర్ యాదవ్, మజ్దూర్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు టి. కృష్ణమూర్తి, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్. మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



ఫిబ్రవరి 11న వరంగల్ రురల్ జిల్లా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ బలిదానం రోజు సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చకిలం రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, కాల్వల త్రిలోకేశ్వర్, జిల్లా, మండల నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు ఫూలే

రాష్ట్రపర్వం

# హైదరాబాద్‌లో కనీస సదుపాయాలు మృగ్యం

• కృష్ణ చైతన్య

హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చి దిద్దుతున్నామంటూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తరచూ వేల కోట్ల రూపాయల పథకాలను ప్రజల ముందు ఉంచి వారిని ఊహా ప్రపంచంలో విహరించేలా చేస్తూ ఉంటారు. కానీ పథకాలకు నిధులు విడుదల చేయకపోవడంతో కనీస పౌర సదుపాయాలు కరవై నగర జీవనం దుర్భరంగా తయారవుతోంది.

కనీసం వర్షానికి రోడ్లపై పడే గుంటలను పూడ్చడం కూడా సాధ్యపడటం లేదు. కాలుష్యం విషయంలో నగరం దేశంలోని విషమ పరిస్థితులలో ఉన్న నగరాలలో ఒకటిగా పేరు పొందుతోంది. ప్రభుత్వం నుండి నిధులు అందక పోవడంతో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రకటించిన పలు పథకాలు అమలుకు నోచుకోవడం లేదు. కనీసం వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో అయినా ప్రభుత్వం కేటాయింపులు జరుపని పక్షంలో నగరాభివృద్ధి అటక ఎక్కిన్నట్లే అని అధికారులు ఆందోళన చెందుతున్నారు.

గత సంవత్సరం మునిసిపల్ ఎన్నికలలో టీఆర్ఎస్ ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర వహించాడని ముఖ్యమంత్రి తనయుడు కె.టి.రామారావును పొగడ్తలతో ముంచెత్తారు. అందుకు బహుమానంగా ఆయనకు మునిసిపల్ పాలనా శాఖను కూడా అప్పచెప్పారు. ఆయన ఆధ్వర్యంలో ప్రపంచ నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పుకొంటూ వచ్చారు.

ఇది జరిగి సంవత్సరం పైగా దాటింది. తరచూ విదేశీ పర్యటనలు జరపడం మినహా ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. నిధులు లేక రూ.30 వేల కోట్లకు పైగా వ్యయం కాగల పలు పథకాలు మూలనపడే ప్రమాదం ఏర్పడింది. వీటిలో రూ.25 వేల కోట్ల వ్యయం కాగల 111 కి.మీ పొడవు ఆకాశ మార్గాలు, 11 కారిడార్లు, 54 జంక్షన్‌లు, 68 ప్రధాన రహదారులు ప్రముఖంగా ఉన్నాయి. 12 జంక్షన్‌లలో ఈ పనులు ప్రారంభించేందుకు రూ.2,631 కోట్లు మంజూరు చేసినా కేవలం రెండు చోట్ల మాత్రమే పనులను ప్రారంభించారు.

జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా నగరంలో మురికివాడలలో పేదలకు రూ.7,900 కోట్ల వ్యయంతో లక్ష రెండు పడక గదుల గృహాలు నిర్మించి ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఓట్లు పొందారు. అయితే ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టడం కోసం నిర్మించిన ఐడీహెచ్ కాలనీ 396 గృహాలు తప్ప ఎన్నికలు జరిగిన 13 నెలల అనంతరం ఒక ఇంటిని కూడా అదనంగా నిర్మించక పోవడం గమనార్హం.

50 చోట్ల రూ.1,725 కోట్ల వ్యయంతో 20,569 గృహాలు నిర్మించడానికి ఆమోదం తెలిపినా, ఇప్పటి వరకు కేవలం అహ్మద్‌గూడలో 4,428 గృహాలను రూ.383 కోట్ల వ్యయంతో నిర్మించడం కోసం టెండర్‌లను మాత్రమే ఖరారు చేశారు. మిగిలిన చోట్ల ఇంకా టెండర్ల ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

నగరంలో రూ.300 కోట్ల వ్యయంతో 200 అత్యాధునిక మార్కెట్‌లను నిర్మిస్తామని ప్రకటించారు. మొదటి దశలో 50 మోడల్ మార్కెట్‌లను నిర్మించాలని నిర్ణయించారు.

**ప్రభుత్వం నుండి నిధులు అందక పోవడంతో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రకటించిన పలు పథకాలు అమలుకు నోచుకోవడం లేదు. కనీసం వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో అయినా ప్రభుత్వం కేటాయింపులు జరుపని పక్షంలో నగరాభివృద్ధి అటక ఎక్కిన్నట్లే అని అధికారులు ఆందోళన చెందుతున్నారు.**

అయితే ఇప్పటికి కేవలం 13 మాత్రమే పూర్తి చేశారు. మిగిలినవి కాగితాలకే పరిమితం అయ్యాయి. ఇతర పథకాలూ ఈ విధంగానే ఉన్నాయి. చివరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన పథకాలు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఆయా నిధులను ఇతరత్రా మళ్లిస్తున్నారు. హైదరాబాద్‌లో కూకట్‌పల్లి, మల్లాపూర్, చిలకలగూడ (దూద్ బావి), బేగం బజార్‌లలో హోల్‌సేల్ చేపల మార్కెట్‌లను నిర్మించడం కోసం జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు రూ.4.45 కోట్లను విడుదల చేసింది. సంవత్సరాలు గడచినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించవలసిన 10 శాతం మొత్తంను విడుదల చేయక పోవడమే అందుకు కారణం.

ఇంధన పొదుపులో కీలక పాత్రవహించే ఎల్ఈడీ బల్బులను అమర్చే కార్యక్రమాన్ని కూడా నిధుల కొరతతో కొనసాగించలేక పోతున్నారు. నగరంలోని 4.13 లక్షల వీధి దీపాలను మార్చేందుకు రూ.483 కోట్ల మేరకు నిధులు అవసరం కాగా, రూ.273 కోట్లకు మించి ఖర్చు పెట్టలేమని నగర పాలక సంస్థ చేతులు ఎత్తేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొనే ప్రయత్నం చేయడం లేదు. ఈ దీపాలను అమర్చితే సాలీనా రూ.76 కోట్ల మేరకు ఇంధనం ఆదా కాగలదని భావిస్తున్నారు. ■




ఫిబ్రవరి 8న జనగాం జిల్లా తరిగొప్పల మండలంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశాల్లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జనగాం జిల్లా అధ్యక్షుడు కె.వి.ఎల్.ఎన్.రెడ్డి, తరిగొప్పల మండల అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపర్వం

# రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం - పేదలకు ప్రాణ సంకటం

తెలంగాణలో అన్ని రంగాలతో పాటు వైద్యరంగాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. ప్రభుత్వ అసమర్థతతో ఆరోగ్య తెలంగాణ హామీలు నీటి మీది రాతలుగానే మిగిలిపోతున్నాయి. వైద్యరంగంలో దేశంలో తెలంగాణను నెంబర్ వన్ చేస్తామని, హైదరాబాద్‌ను హెల్త్ క్యాపిటల్ చేస్తామని చెప్పడం తప్పితే.. ముఖ్యమంత్రి కేసీఆర్ గానీ, మంత్రులు, ప్రభుత్వం గానీ ఆచరణలో మాత్రం చేసిందేమీ లేదు. ఫలితంగా వైద్యం సామాన్యుడికి అందని ద్రాక్షగా మారింది. మెరుగైన వైద్యం అందక పేదల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇటీవల నీలోఫర్ దవాఖానాలో వారం వ్యవధిలోనే ఐదుగురు మృత్యువాతపడడం తెలంగాణలో ప్రభుత్వ వైద్యం దుస్థితికి అద్దం పడుతుంది.

నీలోఫర్ హాస్పిటల్లో వరస దుర్ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో బిజెపి శాసనమండలి పక్షనేత, హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు నేతృత్వంలో బిజెపి బృందం ఫిబ్రవరి 7న ఆస్పత్రిని సందర్శించింది. నీలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను కలిసి వివరాలు తెలుసుకుంది. వివిధ విభాగాలను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులను బిజెపి నాయకులు పరామర్శించారు.

ఈ సందర్భంగా ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ... "ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స సాధారణ ప్రజానీకానికి అందని ద్రాక్షగా మారింది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించుకోవడం సర్వసాధారణంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో నీలోఫర్‌లో వారం రోజుల్లో ఐదుమంది చనిపోవడం తీవ్ర బాధాకరం. ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. రోగ నిర్ధారణ పరీక్షలకు కావాల్సిన యంత్ర సామాగ్రి లేదు. సరిపోయినంతంగా మందులు అందుబాటులో ఉండడం లేదు. ప్రభుత్వాసుపత్రులపైనే ఆధారపడిన పేదలు సరైన వైద్య సదుపాయాలు లేక, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడడం ఎంతో ఆవేదనకు గురిచేస్తోంది." అని వాపోయారు. ఈ మధ్యకాలంలో గాంధీ ఆస్పత్రిలో సెలైన్ బాటిల్‌లో 'ఫంగస్' చేరడంతో ఓ వ్యక్తి ప్రాణాపాయ స్థితికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు.



"రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను విశ్వ నగరంగా మారుస్తామని పదేపదే ప్రకటనలు చేస్తోంది. సరైన వైద్య సదుపాయాలు కల్పించకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా మారుతుంది? హైదరాబాద్ లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే, మారుమూల ప్రాంతాలల్లో ఎంత అధ్వాన్నంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు," అని వసతుల లేమిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, సరిపోయినంత మంది డాక్టర్లను, ఇతర వైద్య సిబ్బందిని నియమించి ప్రజా ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలని టీఆర్ఎస్ ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందక, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నీలోఫర్ మరణాలపై, ప్రభుత్వ అస్పత్రులకు సరఫరా అవుతున్న మందులు, ఫ్లూయిడ్స్‌పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్.గౌతమ్ రావుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**



ఫిబ్రవరి 11న కూకట్‌పల్లి బిజెపి కార్యాలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ బలదిదానం సందర్భంగా సమర్పణ దివస్ కార్యక్రమం జరిగింది. బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కన్నా రవికుమార్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాత్రి దామోదర్, ఎ.శ్రీధర్, నాయినేని పద్మారావు, బంధ విశ్వేశ్వర్ రావు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ షాజహాన్, బీజేవైఎం నాయకులు అక్కల విజిత్ వర్మ, డివిజన్ అధ్యక్షులు ఎంజాల మల్లేష్, పి.శ్రీనివాస రెడ్డి, ఎస్.హరిబాబు, కాసుల మహేందర్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంత చదివామన్నది కాదు, ఆ చదువు ఎంత సంస్కారం నేర్పిందనేదే ముఖ్యం. - వివేకానంద

విశ్లేషణ

# తెరలేచిన కొలువుల జాతర

నిరుద్యోగులకు శుభవార్త. త్వరలో 11.50 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు 2.84 లక్షలుండగా, ప్రైవేటు ఉద్యోగాలు 8.75 లక్షల వరకు ఉన్నాయి. ఈ ఏడాది వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగావకాశాలు గణనీయంగా పెరగనున్నాయని ఓ నియామక సంస్థ మైహైరింగ్ క్లబ్ డాట్‌కామ్ అనే జాబ్ పోర్టల్ చేపట్టిన సర్వేలో వెల్లడైంది. దేశంలో 21 ప్రధాన నగరాల్లో 12 రంగాల్లో 6,790 కంపెనీలను సర్వే చేసినట్టు ఆ పోర్టల్ తెలిపింది. ఈ సర్వే ప్రకారం వ్యవస్థీకృతరంగంలో దాదాపు 8.75 లక్షల కొత్త ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తయారీ రంగం అధిక ఉద్యోగాలను కల్పించనుంది. మెట్రో నగరాలతో పోల్చితే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కొత్త ఉద్యోగాల కల్పన అధికంగా ఉండనుంది. అటు ఇప్పటికే ఉద్యోగాల్లో కొనసాగుతున్న వారి వేతనాలు కూడా పెరుగుతాయని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న డిజిటల్ ఇండియా, స్మార్ట్‌సిటీ పథకాలతో కొత్తగా 30 వేల నుంచి 50 వేల ఐటీ ఉద్యోగాలు వస్తాయని అంచనా వేసింది. ఇక ప్రాసెసింగ్, ఇండస్ట్రియల్, బిల్డింగ్ మెటీరియల్, సిమెంట్, ఆటోమేషన్, ప్లాస్టిక్ రంగాల్లోనూ 1.50 లక్షల నియామకాలు జరిగే అవకాశం ఉంది. కెమికల్, ఫార్మాస్యూటికల్స్, ఇంజనీరింగ్ రంగాల్లోనూ నియామకాలు పెద్దఎత్తున జరగనున్నాయి.

అటు కేంద్ర ఉద్యోగ కల్పనకు మోదీ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఇందుకు కారణమని ఆ సంస్థ అంచనా చేసింది ప్రభుత్వం కూడా ఉద్యోగాల సంఖ్యను గణనీయంగా పెంచింది. కొత్తగా 2.84 లక్షల నియామకాలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంది. దశలవారీగా నోటిఫికేషన్ జారీ చేసి నియామకాలను చేపట్టనున్నారు. పాలనను సరళతరం చేయడం తో పాటు మెరుగైన పౌరసేవలు అందించేందుకు మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 32.84 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కొత్త నియామకాలు పూర్తయితే 2018 నాటికి ఈ సంఖ్య 35.67 లక్షలకు చేరుతుంది.

## శాఖల వారీగా కొత్త కొలువుల వివరాలు


| | |
|---|---|
| హోంశాఖ | : 6,067 |
| పోలీసు బలగాలు | : 1.06 లక్షలు |
| విదేశాంగ శాఖ | : 2,109 |
| నైపుణ్యాభివృద్ధి శాఖ | : 2,027 |
| పౌరవిమానయానం | : 1,045 |
| తపాలా శాఖ | : 20,442 |
| పర్యావరణం, అడవులు | : 2,165 |
| మైనార్టీ వ్యవహారాలు | : 91 |
| గనులు | : 1,351 |
| అంతరిక్ష విభాగం | : 3,068 |
| సిబ్బంది వ్యవహారాలు | : 2,367 |
| జలవనరులు | : 3,632 |

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరగనుండడంతో నిరుద్యోగుల్లో సంతోషం వ్యక్తమవుతుంది. పదో తరగతి నుంచి పీజీ, పీహెచ్‌డీ వరకు.. ఇంజనీర్లు, డాక్టరు డిప్లొమా హోల్డర్లు.. ఎంతోమంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్నారు. తమ నైపుణ్యాలను, ప్రతిభా సామర్థ్యాలను మెరుగుపర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు.

–జనసందేశ్ ప్రతినిధి




ఫిబ్రవరి 18న హైదరాబాద్ బండ్లగూడలో బిజెపి మేడ్చల్ జిల్లా ప్రశిక్షణా శిబిరం జరిగింది. ఇందులో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీదర్ రావు, ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రాణి పద్మావతిపై అనవసర వివాదం

• రాకా

భారతదేశంలోని ఒక కుహనా మేధావి వర్గం జాతీయవాద మూలాలపై, జన విశ్వాసాలపై ఎప్పుడూ దాడి చేస్తూనే వస్తోంది. చరిత్ర వక్రీకరణ ఈ వర్గానికి ఒక పెద్ద ఆయుధం. ఉదాహరణకు టిప్పు సుల్తాన్నే తీసుకుందాం. టిప్పు పరమ లోక కంటకుడు. మందిరాలను ధ్వంసం చేయడం, ప్రజలను పట్టి పీడించడంలో ఆరితేరిన వాడు. ఉత్తర కేరళలోని అణువణువూ టిప్పు దుర్మార్గాలను కథలుకథలుగా చెబుతుంది. కానీ మన కుహనా మేధావులు టిప్పును భుజానికెత్తుకుని, పొగిడి పంచామృతం తాగించేస్తారు.

అసలు జోధాబాయి, అనార్కలీలు చరిత్రలో లేనేలేరు. కానీ వారి అమర ప్రేమ కహానీలను కథలుకథలుగా చెబుతారు. సినిమా తెరల మీదకి ఎక్కిస్తారు. కానీ రాణి పద్మిని విషయానికి వచ్చే సరికి ఇదే లాజిక్ పనిచేయదు. ఎందుకంటే సాధారణ జనబాహుళ్యం, ముఖ్యంగా రాజస్థానీయులు రాణి పద్మినిని స్వాభిమానానికి ప్రతీకగా భావిస్తారు. ఆమెను చేజిక్కించుకునేందుకు అల్లావుద్దీన్ ఖిల్జీ ప్రయత్నిస్తాడు. ఏకంగా యుద్ధమే చేస్తాడు. చివరికి పతి రావల్ రతన్ సింగ్ యుద్ధంలో చనిపోయాడని తెలిశాక, రాణి పద్మిని పధ్నాలుగువేల రాజపుత్ర మహిళలతో కలిసి అగ్నికి ఆహుతి అవుతుంది.

ఈ కథకు చారిత్రిక ఆధారాలు లేవు. కానీ జనశృతిలో ఈ కథ ఉంది. నెహ్రూ నుంచి అవనీంద్రనాథ్ ఠాకూర్ వరకు వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను రాణి పద్మిని వీర గాథ ప్రభావితం చేసింది. సరిగ్గా ఈ కథనే ఇప్పుడు కొందరు ఎంచుకుని ఒక సినిమా తీయాలని ప్రయత్నిస్తున్నారు. అంతవరకూ బాగానే ఉంది. ఈ కథలో అల్లావుద్దీన్ ఖిల్జీ పద్మినిల "అమర ప్రేమ"ను చూపిస్తారు. దానికి సెక్యులరిజం రంగు పూస్తారు. జనమానసంలో ఉన్న చరిత్రను వక్రీకరిస్తారు. ఇక్కడే సమస్య మొదలవుతుంది. అదేమిటంటే సినిమాటిక్ లిబర్టీ గురించి మాట్లాడతారు. రచయిత స్వాతంత్ర్యం గురించి తెలిసిన నాలుగు ముక్కలు వల్లె వేస్తారు.

దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ చేసింది ఇదే. గతంలో ఆయన జోధా అక్బర్ తీశారు. అప్పుడూ రాజపుత్రులు చరిత్ర వక్రీకరణ గురించి వాదించారు. కానీ వారి వాదన అరణ్య రోదన అయింది. ఆ తరువాత బాజీరావు మస్తానీ తీశారు. ప్రపంచ చరిత్రలో బాజీరావు ఒక అద్వితీయ యోధుడు. ఆయన జీవించింది నలభై, యాభై ఏళ్లు. ఆయన జీవితకాలంలో నలభై భయంకర పోరాటాలు చేశారు. ఒక్క పోరాటంలోనూ ఓడిపోలేదు. ఆ కథనంతా పక్కన పెట్టి మస్తానీ అనే ఒక మహిళతో ఆయన ప్రేమాయణాన్నే సినిమాగా మలిచారు. ఇప్పుడు పద్మిని జీవితంపై తీస్తున్న పద్మావతి సినిమాలో రాజపుత్ర కరణీ సభ సంస్థ ఆయనకు పలుమార్లు లేఖలు రాసింది. ఆయన కనీసం పట్టించుకోలేదు. అంతే కాదు. అసలు రాణి పద్మిని కథే కాల్పనికం అని వాదించాడు. కనీసం రాజపుత్ర సభ నాయకులను కలిసేందుకు సైతం సమయం ఇవ్వలేదు. పైగా రణవీర్ సింగ్ వంటి నటుడిని, అతనితో సాన్నిహిత్యం ఉన్న దీపికా పదుకోన్‌ను ముఖ్య తారలుగా పెట్టుకోగానే ప్రజలకు సినిమాలో ఏం చూపిస్తారోనన్న అనుమానం సహజంగానే కలుగుతుంది. "కలలోనైనా దీపికను ముద్దు పెట్టుకుని రోమాన్స్ చేసే అవకాశం వస్తే చాలు. ఈ సినిమా చేసేస్తాను" అని అల్లావుద్దీన్ ఖిల్జీ వేషం వేస్తున్న రణవీర్ సింగ్ వ్యాఖ్యానించడం కూడా అగ్నికి ఆజ్యం పోసింది. వీటన్నిటికి తోడు సంజయ్ లీలా భన్సాలీ రాజపుత్రులతో చర్చించడానికి నిరాకరించడం మరింత ఆగ్రహానికి గురి చేసింది.

విషాదం ఏమిటంటే కుహనా సెక్యులర్ బ్రిగేడ్ భన్సాలీకి అనుకూలంగా రంగంలోకి దిగింది. అసలు పద్మిని కథే కట్టుకథ అని వాదించడం మొదలుపెట్టింది. అంతే కాదు. కథే కట్టుకథ అయినప్పుడు దర్శకుడు సినిమాటిక్ స్వాతంత్ర్యం తీసుకోవడంలో తప్పు లేదని వాదించింది.

తమాషా ఏమిటంటే మన తెలంగాణకి చెందిన వీరుడు సర్వాయి పాపడి గురించి తెలంగాణా చరిత్రలో ఎక్కడా రాసి లేదు. కానీ ఆయన కట్టించిన గుడులు ఉన్నాయి. ఆయన వాడుకున్న కోటలు ఉన్నాయి. మెకంజీ అనే బ్రిటిష్ అధికారి రాయలసీమ జానపద గీతాలు సేకరిస్తూంటే అందులో ఒక గొల్లవాడు సర్వాయి పాపడి కథను పాడటం విన్నాడు. దాన్ని బట్టి, అందులో పేర్కొన్న ప్రదేశాలను బట్టి సర్వాయి పాపడి కథను రూపొందించాడు. ఇది చరిత్రా కాదా అన్నది చూసే దృక్పథం బట్టి ఉంటుంది.

దేశ చరిత్ర, సామూహిక జన స్మృతితో ముడిపడ్డ అంశాలను చేపట్టే ముందు, జన విశ్వాసాలను సినిమా బాక్సాఫీస్ బేరాల కోసం బజారులో నిలబెట్టే ముందు దర్శకులు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అంతే కాదు. వారు చేసే ప్రయత్నాలను కుహనా సెక్యులర్ వర్గాలు ఉపయోగించుకుని, తమ తమ రాజకీయ కుంపట్లను రాజేస్తాయన్నదీ గుర్తించాలి. ■



ఫిబ్రవరి 18న హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో తెలుగు పద్మా అవార్డు గ్రహీతలకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.



తత్వజ్ఞానం శ్రేష్ఠమైనదే అయినా జీవితంలో దాని సాక్షాత్కారం లేకపోతే నిరుపయోగం. – దత్తోపంత్ ఠేంగ్డేజీ